వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 24, ఏప్రిల్, 2023 16 పేజీలు


## బాధిత రైతులకు అండగా ప్రభుత్వం..



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..



# రేషన్ దుకాణాల్లో అవకతవకల నివారణకు చర్యలు

2 లో..

**రేషన్ సక్రమ పంపిణీకి కమిటీలు**

**గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిల్లో ఏర్పాటు**

**ఎప్పటికప్పుడు పర్యవేక్షణ**

ప్రభాతవార్త ప్రతినిధి , జయశంకర్ భూపాలపల్లి

ప్రజా పంపిణీ వ్యవస్థ(పిడిఎస్)ను మరింత పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక వైపు సివిల్ సప్లయ్ అధికారులు, మరో వైపు పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచి రేషన్ బియ్యం ఆహార భద్రతా కార్డులు ఉన్న వారందరికీ సక్రమంగా చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం చౌకధరల దుకాణాల నుండి ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేసి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ పంపిణీలో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకోకుండా, బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటకుండా ఎన్ని రకాల పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పలు చోట్ల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

2లో..

# ఎన్నాళ్లు.. ఇంకెన్నాళ్లు?

**ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోవాల్సిందేనా...!**

**ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం..**

రేగొండ, ప్రభాతవార్త

సులేమాన్ గోరి పేర్లపైన పట్టాలు ఉండడం వల్ల ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూములను సాగు చేసుకుంటూ ప్రస్తుతం సులేమాన్ గోరి చెల్లెలైన తున్నిసబేగం కుమారుడు హుస్సేన్‌కి సుమారు 60ఎకరాల పైబడి కౌలురూపేనా చెల్లించడం జరుగుతుందని రైతులు తెలియజేశారు. కొన్ని వేల ఎకరాలలో భూములను సాగు చేస్తూ కేవలం సాగుకే పరిమితమైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో..

## ములుగులో ఎమ్మెల్యే టికెట్‌కై బిజెపిలో ఆశావహులు

**టికెట్ ఆశిస్తున్న వారు అరడజనుకు పైనే**

ములుగు, ప్రభాతవార్త : మరో 8 నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ములుగు జిల్లాలో భారతీయ జనతా పార్టీ నుండి నాయకులు ఎమ్మెల్యే టికెట్ కై ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో అరడజనుకు పైగానే నాయకులు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారు.

16లో..

## నర్సంపేటలో భారీ వర్షం





2 లో..

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురియడంతో నర్సంపేట ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంటలు, మిర్చి కల్లాలు వరి పంటలు దెబ్బతిన్నాయి.

# ఎన్నాళ్లు..ఇంకెన్నాళ్లు..?

(మొదటి పేజీ తరువాయి..)

గోరికొత్తపల్లి గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని గత 100సంవత్సరాల క్రితం మహమ్మద్ గోరి కుమారుడు అజాంజాయి గోరి కుమారుడు సులేమాన్ గోరి చెల్లెలైన తున్నిస బేగం 100సంవత్సరాల క్రితం గోరికొత్తపల్లి చుట్టూ ప్రాంతాలైన నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపెల్లి, కొప్పుల, వెంకటేశ్వర్లపల్లి, ఆపరిపాలనలో భాగంగా 4250ఎకరాల పైబడి అజంజాయి గోరి మహమ్మద్ గోరి, సులేమాన్ గోరీ, తున్నిస బేగం. పేరు మీద పట్టాలు కలిగి ఉన్నాయి.

**ఇన్నేళ్లు ఇంకెన్నాళ్లు మా భూములు..?**

**అక్కల రాజమౌళి : నిజాంపల్లి రైతు**

ఏన్నేళ్లు ఇంకెన్నేళ్లు ఈపట్టాకాలంలో నాకు 6ఎకరాల భూమి కలదు. కానీ సులేమాన్ గోరి పైన పట్టాకాలం ఉండటం వల్ల నాకు ఎలాంటి ప్రయోజనం లేకపోతుందని ఆవేదనతో 'ప్రభాతవార్త'కు వెలిబుచ్చారు. పట్టాకాలంలో ఉన్నటువంటి సులేమాన్ గోరి కాలంను తొలగించి సాగు చేస్తున్నటువంటి రైతులకు పట్టాపాస్ పుస్తకాలు అందించాలని వ్యక్తపరిచారు.

**ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోవాల్సిందేనా..?**

**గాంధీనగర్ గ్రామ రైతు : వనపర్తి శ్రీనివాస్**



మా గ్రామం గాంధీనగర్. రెవెన్యూ గ్రామం గోరికొత్తపల్లి కేంద్రంగా చేసుకొని దొరలు మా భూములను గత 100సంవత్సరాల నుండి మా తాతలు, ముత్తాతల నుండి సాగు చేసుకునే ఉంటున్నాము కానీ ఈ సులేమాన్ ఘోరీ పైన పట్టాకాలంలో ఉండటం వల్ల మాకు ఎలాంటి ప్రభుత్వ పథకాలైన రైతు భీమా, రైతుబంధు, పంట రుణాలు అర్హులుగా పొందలేక పోతున్నాము. అనివార్య కారణాల వల్ల చనిపోతే మాకు రైతు భీమా వర్తింపజేసే విధంగా లేదని రైతు రుణాలు మాకు వచ్చేటట్లు లేదని బాధను 'ప్రభాతవార్తకు' వెలిబుచ్చారు.

**ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం**

**బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు లక్కర్స్ నరేష్**



మా ప్రాంతంలో ప్రజాప్రతినిధులు పర్యటించినటువంటి సందర్భాలలో రైతులందరూ భూసమస్యపై ఏకతాటిగా వెళ్లి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న కానీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగానే ఉంది. ఇప్పటికైనా మా భూ సమస్యను పరిష్క రించి రైతులకు పట్టా పుస్త కాలను అందించే విధంగా తగు చర్యలు తీసు కోవాలని తెలిపారు.

# నర్సంపేటలో భారీ వర్షం



(మొదటి పేజీ తరువాయి..)

నర్సంపేట మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన మొక్కజొన్నలు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. పట్టణంలోని ద్వారకపేటరోడ్డు, మాదన్నపేట రోడ్లలో నీరు చెరువులను తలపించాయి. గురిజాల, లింగాపురం తదితర గ్రామాలలో రాళ్ల వర్షం కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# అవకతవకలకు నివారణ చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పలు ప్రాంతాల్లో కొందరు రేషన్‌కార్డుదారుల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసుకుని ఎక్కువ ధరకు బయటి వ్యక్తులకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో కొందరు పట్టుబడి కేసుల పాలైన సంగతి తెలిసిందే. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడి ప్రజా ప ంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు. ఈ క్రమంలో ఆహార భద్రతా పథకం కింద సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. మరింత పటిష్టంగా పకడ్బందీగా అమలు చేసేందుకు సంస్కరణలు ప్రవేశపెట్టారు. రేషన్ సరుకుల సక్రమ సరఫరాకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్గదర్శకాలను కూడా రూపొందించింది. సదరు మార్గదర్శకాల ప్రకారం రేషన్ సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో మూడు కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీల ఏర్పాటుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిల్లో ఈ కమిటీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార భద్రతా కార్డులు ఉన్న వారికి రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కమిటీలకు తెలియపర్చవచ్చు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్టు కింద కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను ఈ కమిటీల్లో నియమిస్తారు. గ్రామ స్థాయిలో చైర్మన్‌గా సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి కన్వీనర్‌గా విజిలెన్స్ కమిటీలను నియమిస్తారు. మూడు నెలలకొకసారి రేషన్ పంపిణీ విషయమై ఈ కమిటీల ఆధ్వర్యంలో సమీక్ష చేస్తారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసే ఈ కమిటీల్లో మరికొంత మంది సభ్యులుగా ఉంటారు. డివిజన్ స్థాయలో ఏర్పాటు చేసే విజిలెన్స్ కమిటీకి అడిషనల్ కలెక్టర్ లేదా ఆర్డీవో చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ఆర్‌డివో కార్యాలయంలోని ఏవో కన్వీనర్‌గా ఉంటారు. కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఒక మహిళ, మండల స్థాయి రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ అధ యక్షుడితో పాటు మరికొందరికి ఈ కమిటీలో అవకాశం కల్పిస్తారు. జిల్లా స్థాయి కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. అదనపు కలెక్టర్ కోచైర్మన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఉంటారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీల్లో ఉంటారు. ఈ కమిటీకి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కన్వీనర్‌గా ఉంటారు. మూడు నెలలకొకసారి సమావేశాలు నిర్వహించి రేషన్ పంపిణీ విషయంలో ఏవైనా సమస్యలుంటే చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. మూడు స్థాయిల్లో ఏర్పాటు చేసే కమిటీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులకు, మహిళలకు రేషన్ దుకాణాల డీలర్లకు అవకాశం కల్పించడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టమయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదు. ఈ క్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ స్థాయి నుండి మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ సక్రమ రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం సరైందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సారపాక, ప్రభాతవార్త :**



ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి బూర్గంపహాడ్ మండలంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అకాలపు వర్షాలు వల్ల మిర్చి కళ్ళములో తడవటం వల్ల కాయ నలుపు వచ్చి మార్కెట్‌లో రేటు పడిపోయే పరిస్థితి ఉందని, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా యాసంగి వరి పంట రైతుల్ని ప్రభుత్వం గిట్టుబాటు రేటు కల్పించాలని, కల్లాలలో వరి ధాన్యం తడిసి ముద్దయిందని, రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వస్తదో రాదో అని ఆందోళన చెందుతున్నారని, దళాల చేతిలో మోసపోతున్న రైతులు మూలికే నక్కపై తాటికాయ పడ్డట్టు అకాలపు వర్షాలు కురవటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల్ని, వరి పంట పండించిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు.

# ఎల్‌డిఎం ఇంచార్జి నియామక పాత్రలు అందజేసిన ఎమ్మెల్యే పొదెం

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య సిఫారసు మేరకు ఎల్‌డీఎం(లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్) పినపాక, ఆశ్వారావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌లుగా నియమితులైన మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావులకు జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. అనంతరం ధర్మారావు, అర్జున్ రావు తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం లక్ష్మణ్, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, కొత్తగూడెం పట్టణం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయి ప్రకాష్, టిడిపి నాయకులు, ఎస్‌కే.అజీమ్ పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

చిరిగిన చొక్కా అయినా వేసుకో.. మంచి పుస్తకం కొనుక్కో అని పెద్దలు ఊరికే అనలేదని సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిర్రు సుధాకర్ అన్నారు. ఆదివారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గ్రంధాలయంలో కేక్ కట్ చేసి పాఠకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాలు చదివితేనే విజ్ఞానం సమకూరుతుందని, విజ్ఞానం అనేది సముద్రం లాంటిదని, ఎంత చదివినా కూడా మనం నేర్చుకోవాల్సింది ఇంకా ఉంటుందన్నారు. మనం నిత్య విద్యార్థుల్లా నేర్చుకుంటూనే ఉండాలన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రంధాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు కావలసిన పుస్తక సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీ.కార్తికేయ, డి.కోటేష్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వీఓఏల సమ్మెకు ఎమ్మెల్యే పొదెం మద్దతు



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గత ఏడు రోజులుగా ఐకేపీ, వీఓఏలు అంబేద్కర్ సెంటర్ నందు సమ్మె చేస్తున్న స్థలానికి ఆదివారం వెళ్లి వారికి, మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐకేపీ, వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని వాళ్ల చేస్తున్న సమ్మె చాలా న్యాయమైనదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి వారి న్యాయమైన డిమాండ్లు, గౌరవ వేతనం రూ.26వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, ఎల్‌డిఎం ఇన్చార్జిలు మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, స్టేట్ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ విరపురం రామ్‌లక్ష్మణ్, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ చింతరేళ్ల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యడారి ప్రదీప్, ఉబ్బ వేణు, కొత్త శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకులు ఓంపోలు దేవకీ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి చందన అలంకరణ

## -వైభవోపేతంగా అహోబిలమఠం అక్షయ తృతీయ ఉత్సవం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని పావన పవిత్ర గోదావరి నది తీరంలో వెలిసిన శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో స్వామివారికి చందనం అలంకరణ ఘనంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి 32 కిలోల చందనాన్ని అలంకరించారు. అక్షయ తృతీయ మహోత్సవంలో భాగంగా ఈ అలంకరణ నిర్వహించినట్లు ఆలయ అర్చకలు శ్రీ కృష్ణ చైతన్య తెలిపారు. అక్షయ తృతీయ ఉత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని వరాహ నరసింహస్వామి వారిని దర్శించుకోవడం వల్ల సకల సంపదలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా చందనంతో అలంకరించిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయం వద్దకు కదిలి వచ్చారు. ఉత్సవంలో భాగంగా సాయంత్రం హోమం, చందనం సమర్పణ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

**కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన వేమునూరి సత్తిరెడ్డి(65) అనే వృద్ధుడు అనారోగ్యం కారణం చేత వీరాపూర్ గ్రామ శివారులోని కొత్తకొంట వద్ద మద్ది చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతుడు సత్తిరెడ్డికి గతంలో హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స చేపించినప్పటికీని నయం కాకపోవడంతో ఆదివారం ఉదయం బహిర్భుమికని ఉదయం 5గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్లినట్లు తెలిపారు. ఎతంకు తిరిగి రాకపోవడంతో ఉదయం 10గంటల ప్రాంతంలో వెతుకగా సుమారు 11గంటల ప్రాంతంలో గ్రామ శివారులోని కొత్తకొంట దగ్గర మద్ది చెట్టుకు నవారు పట్టె తాడుతో ఉరి వేసుకొని కనిపించినట్లు తెలిపారు. అనారోగ్యం కారణంతో జీవితంపై విరక్తి చెంది తీవ్ర మనస్థాపంతో ఉరి వేసుకొని చనిపోయినట్లు మృతుని కుమారుడు వేమునూరి సాంభశివరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతాంగం ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఆదివారం అంకుషాపూర్ లో వరి ధాన్యం కల్లాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.... గత పదిహేను రోజుల నుండి ధాన్యం దిగుబడి వస్తుందని కల్లాల కోసం దీనంగా ఎదురుచూస్తున్నారన్నారు. కొంత మంది రైతులు సమయానికి కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడం మూలంగా నేరుగా దళారీల ద్వారా ధాన్యం తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. తద్వారా జిల్లాలోని రైతాంగం కోట్లాది రూపాయలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కొనుగోలు సెంటర్లలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారం అందుబాటులో ఉంచాలన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతాంగం టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోయేసరికి రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం జిల్లాలో 353 కొనుగోలు సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా కేవలం కొన్ని సెంటర్లు మాత్రమే ప్రారంభించారన్నారు. ఈ రబీ సీజన్‌లో జిల్లాలో వరి రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు బాసిర సంపత్ రావు, రైతులు సామంతుల రమేష్, చేలిక తిరుపతి, ఓరువాల అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వల్లాల క్రిష్ణహరి




**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి తెలంగాణ ప్రాంతపద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తి మురళి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా క్రిష్ణహరి మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సత్యం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అలుస భద్రయ్య, ఒడ్నాలరవీందర్ వాసు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

**రామడుగు ప్రభాతవార్త:**

ప్రకృతి వైపరిత్యాల మూలంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఇందులో ఎలాంటి అపోహలు గురై రైతులుఅధైర్య పడవద్దని గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ ఆదేశాల మేరకు అకాల వర్షాల కారణంగా అదివారం మార్కెట్ యార్డులో రైతులు పోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడి తిరుపతి మాట్లాడుతూ తడిసిన ప్రతి గింజనుప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాద ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పైండ్ల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం

**- కొనుగోలు కేంద్రాలు తెరవకనే నష్టపోయామంటున్న రైతులు**

**- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో మడిపల్లి రైతు గోడు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైంది. పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో మడిపల్లి రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు నేరేళ్ళ వెంకన్న తన 14 ఎకరాల్లో వేసిన పంటంతా నష్టపోయామని దాదాపు 450 బస్తాల ధాన్యం మొత్తం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తుందని ముందుగానే పర్ధాలు కప్పినా నీళ్ళు ధాన్యంలోకి వచ్చి చేరాయని అన్నారు. ధాన్యం మొత్తం తడిసిపోయిందని కొనుగోలు కేంద్రాలు తెరవక పోవడం వల్లే మేమంతా నష్టపోవాల్సి వచ్చిందంటూ రైతు నేరేళ్ళ వెంకన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముందు వాపోయాడు. రైతు చెప్పిన గోసంతా విన్న భట్టివిక్రమార్క రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని చెప్పారు. అకాల వర్షంతో నష్టపోయినా ప్రతి రైతుకు నష్టపరిహారం దక్కే వరకు పోరాటం చేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు.

## ఎస్ఆర్ బేకరీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

మున్సిపల్ పరిధిలోని జమ్మికుంట పట్టణంలో అన్వేష్ కు చెందిన ఎస్ఆర్ బేకరీ ఆదివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా ఎస్ఆర్ బేకరీ యజమాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, గుంటి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**జఫర్‌గడ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



మండలకేంద్రానికి చెందిన ఓ యువకుడు ట్రాక్టర్‌ను ఢీకొట్టి మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానిక ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల మేరకు మండలకేంద్రానికి చెందిన జనకదత్త(18) శనివారం సాయంత్రం బైక్‌లో పెట్రోల్‌పంపులో పెట్రోల్‌పోసుకుని తిరిగి వెల్లుతుండగా ఎగ్‌బల్ సిమెంట్‌బ్రిక్స్ తయారీ వద్ద రహదారిపై ట్రాక్టర్ నిలిపి ఉండడంతో దానిని గమనించక యువకుడు ట్రాక్టర్ వెనుక భాగాన్ని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం యువకుడిని వర్ధన్నపేట వరంగల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

## అకాల వడగాళ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- ఎకరానికి 20 వేలు నష్టపరిహారం ప్రకటించాలి**

**- తక్షణమే కో ఆపరేటివ్ సోసైటిల సెంటర్లను ప్రారంభించాలి - ఎఐఎఫ్‌బి డిమాండ్**

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కురిసిన ఈదురు గాలలు వడగళ్ల వర్షానికి రైతులు అతలాకుతులమయ్యారని తీవ్రంగా నష్టపోయారని ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ కరంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారిశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ జిల్లా కమిటి సభ్యులు జి ప్రశాంత్ కుమార్, నాయకులు బద్రినేత, గజ్జెల ఆంజనేయులు, హరీష్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ ఈదురుగాలలు వడగాళ్ల రాళ్ల వర్షంతో ఐకెపి సెంటర్‌లో పోసిన దాన్యం తడిసి ముద్దయిందని, మామిడి కాయలు నేల రాలిపోయాయని అన్నారు. కోతకు వచ్చిన వరి రాళ్ల వర్షంతో వడ్లు పూర్తిగా రాలిపోయాయని అన్నారు. అకాల వడగాళ్ల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిన అధికారులకుతెలిసి కూడా ఎందుకు రాలేదనిప్రశ్నించారు. తక్షణమే గ్రామాల్లో వ్యవసాయ అధికారులు మొదులుకుని జిల్లా స్థాయి అధికారుల వరకు పంట నష్టం వేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయం రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చాకుంటలో దెబ్బతిన్న పంటలను సందర్శించిన బిజేపి నాయకులు

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చాకుంట గ్రామంలో దెబ్బతిన్న పంటలను బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో పరిశీలించారు. పూర్తిగా దెబ్బతిన్న మామిడి, మిర్చి, వరి పంటలు కూరగాయల తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టించ పండించిన పంట చేతికిచ్చే సమయంలో ఆకాల వర్షం వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రావడం విచారకరమని అన్నారు. ముఖ్యంగా వరి పంట, మిర్చి, మామిడి, ఖరబూజ, మొక్కజొన్న వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. పంట నష్టపోయే రైతులను ఆదుకునే వరకు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిడి క్రిష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, గంగిడి వెంకటరమణారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ పెద్ది వీరేశం, శక్తి కేంద్ర ఏముండ్ల రవి,ముద్దం చందు, పాలకుర్తి శ్రీకాంత్, సంబోజు వెంకటేశం, పోల్‌దాసరి కమలాకర్, సుప్పరాజు, ఎడ్ల సురేష్, పలువురు బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## చవకబారు ఆరోపణలు మానుకోవాలి

**-కాంగ్రెస్ జిల్లా నాయకుడు మధు వంశీకృష్ణ**

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటల దిష్టిబొమ్మ దగ్ధం**

*చిట్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



టిపిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ కాంగ్రెస్ యూత్ నాయకుడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ముకిరాల మధు వంశీకృష్ణ, ఎంపిటీసీ దెబ్బేట అనిల్ హాజరై మాట్లాడారు. అమరుల త్యాగాలను విస్మరించి సిఎం కేసిఆర్, ఈటల రాజేందర్‌లు నిరంకుశ పాలనను కొనసాగించారని ఆరోపించారు. దళిత భూములను లాక్కొని, ఉన్నపలంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సస్పెన్షన్‌కు గురై పార్టీలు మారారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టిన ఈటల రాజేందర్ తమ నేత రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. భేషరతుగా రేవంత్ రెడ్డికి ఈటల బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకమీదట చావకబారు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, అల్లకొండ కుమార్, సర్వ శరత్, నరేష్, వినయ్, రాజేష్, సాయి కృష్ణ, రాకేష్, భద్రయ్య, రాజు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి చేయూత

*మహాముత్తారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన మేడిపల్లి మల్లక్క కుటుంబానికి తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తి సూచనల మేరకు జిల్లా నాయకులు పక్కల రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం 25కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయంను అందజేసినట్లు తెలిపారు. కులంతో బలం అనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ అందరం ఐకమత్యంతో మాల కుటుంబాలు ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వావిళ్ల మధూకర్, మండల యూత్ అధ్యక్షుడు వావిళ్ల రవి, వావిళ్ల స్వామి, వావిళ్ల వెంకటయ్య, దశరథం, బోడ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# జేపిఎస్‌లను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు**

**కన్నం యుగదీశ్వర్**

*కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీలకు విధించిన ప్రొబేషన్ కాలం పూర్తయినందున వెంటనే వారిని రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం కాటారం మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అమలు చేస్తూ, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి కార్యదర్శి ఎంతో క్రియాశీలకంగా పని చేశారన్నారు. అలాగే గ్రామాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు రావడంతో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య భూమిక పోషించారన్నారు. అలాంటి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం విధించిన ప్రొబేషనరీ కాలం అయినప్పటికీ కూడా వారి విషయంలో రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. సమ్మె నోటీసులో పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్న వారి న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో బిజెపి జేపిఎస్‌ల హక్కుల సాధన కొరకై ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉందన్నారు. ఈసమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామకృష్ణ, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలుమరి సంపత్, సిరిపురం శ్రీమన్నారాయణ, కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చేయూత

**-నిత్యావసర సరుకులు, నగదు అందజేత**

*కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రానికి చెందిన జోడు మధూకర్ సెంట్రింగ్ కూలీ పనికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో మధూకర్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తన మీద ఆధారపడి జీవిస్తున్న వృద్ధ తల్లిదండ్రులకు జీవనం చాలా ఇబ్బందిగా మారిందనే విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి, జిల్లా ఇంచార్జ్ సంబరాతి పోచన్న ఆధ్వర్యంలో 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.3వేల నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నాగరాజు, సంపత్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*భూపాలపల్లిరూరల్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఆదివారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పలు కుటుంబాలను పరామర్శించారు. నాగారం గ్రామంలో బాపు గట్టమ్మ, మేర వెంకన్న, మడప నాగమ్మ, సుడిది పోచమ్మ, ఆజంనగర్ గ్రామంలో వైద్య వెంకటమ్మ, వంగల వెంకటలక్ష్మి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాగారంకు చెందిన మడప రాజు, వారి కుమార్తెను కలిసి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లేపు శోభరఘుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, రాంపూర్ సర్పంచ్ తాటి వెంకన్న, ఎంపిటిసి కొనగొండ వినోదసాయికుమార్, పీఏసిఎస్ వైస్ చైర్మన్ నాంపల్లి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి పాష, మండల నాయకులు భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జేబీసీసీఐ శాశ్వత సభ్యులుగా జనక్‌ప్రసాద్

*కోల్‌బెల్ట్, ఎప్రిల్23, ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్ ప్రసాద్‌ను జేబీసీసీఐ శాశ్వత మెంబర్‌గా నియమిస్తూ ఆలిండియా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు జీ సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జేబీసీసీఐ 11వ వేజ్‌బోర్డు సమావేశం 9వ ధపా చర్చలకు మొదటిసారిగా హాజరై వచ్చిన జనక్‌ప్రసాద్‌కు శాశ్వత మెంబర్‌గా అవకాశం కల్పించటం జరిగిందని సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్ తెలిపారు. ఆయనకు పదవి కేటాయించటం పట్ల రఘుపతిరెడ్డి, చెల్పూరి సదానందం, కుడుదుల శంకర్‌లు హర్షం ప్రకటించారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ

**నలుగురికి గాయాలు**

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన టీఎస్ 03యుబి0131 నెంబర్‌గల ఆర్టీసీ బస్ భూపాలపల్లి నుండి హన్మకొండకు వెళుతుండగా ఇదే డీపోకు చెందిన ఏపీ 36 జెడ్ 0202 అనే నెంబర్ గల బస్సు హన్మకొండ నుండి భూపాలపల్లికి వస్తుండగా మార్గ మధ్యంలో లారీ అసోసియేషన్ సమీపంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ క్రమలో నలుగురు ప్రయాణికులతో గాయాలవగా అందులో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. గాయపడిన వారిని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు ప్రమాద విషయంలో ఆరా తీసారు. ఇదిలా ఉండగా రోడ్డు విస్తరణ విషయంలో ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయనందున తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.



# రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించిన రావు పద్మ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డిపై చేసిన వాఖ్యలను బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా నీ అమ్మ అని మాట్లాడిన రేవంత్‌రెడ్డి వెంటనే బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం జైలుకి వెళ్లిన వ్యక్తి ఈటల రాజేందర్, కానీ ఓటుకు నోటు కేసులో అరెస్టు అయ్యి జైలు వెళ్లి బెయిల్‌పై బయట తిరుగుతున్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి బిజెనెస్ పార్టనర్ అయిన రేవంత్‌రెడ్డి ఒక బీసీ నాయకులు ఈటల రాజేందర్‌పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు. లిక్కర్ స్కాంపై ఒక్కసారి కూడా మాట్లాడనీ నువ్వు ఇయ్యాల ఈటెలని అంటావా అని ప్రశ్నించారు. రోజు రోజుకీ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని గ్రహించి, నీ ఉనికిని కాపాడుకోవడానికి, బ్రేకింగ్ న్యూస్ కోసం ఏది పడితే అది మాట్లాడతా అంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముసలి కన్నీరు. కారిస్తే ఇక్కడ ప్రజలు నిన్ను నమ్మరు నీలాంటి అక్రమార్కుడి గురించి రాష్ట్ర ప్రజలందరికి తెలుసున్నారు. బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన దొంగవి నువ్వు అని నీ పార్టీ నాయకులే ఎన్నో సార్లు ఆరోపణలు చేశారు. ముందు వాటి గురించి మాట్లాడు. ఇకనైనా బ్లాక్మెయిల్ రాజకీయాలు మాని నితి నిజాయితీగా రాజకీయాలు చేయడం నర్చుకోన్నారు.

# అకాల వర్షాల బాదిత రైతులకు అండగా ఉంటా

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఉరుములు మెరుపులు, వడగండ్లు, గాలి వానతో రైతాంగాన్ని అతలాకుతలం చేసి అకాల వర్షాలపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటనే స్పందించారు. శనివారం సాయంత్రమే సంబంధిత జిల్లాల కలెక్టర్లను అధికారులను ఫోన్‌లో మాట్లాడి అప్రమత్తం చేసిన మంత్రి ఆదివారం మరోసారి కురిసిన వానలను నష్టపోయిన పంటలను స్వయంగా పరిశీలించారు. జనగామ జిల్లా కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశారు. జరిగిన పంట నస్టాల అంచనాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి జనగామకు సమీపంలో ఉన్న పెద్దపహాడ్ గ్రామంలో పంట నష్టాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితమే ప్రకృతి బీభత్సానికి రైతాంగం బలైంది. సీఎం కేసీఆర్ ఆయా చోట్ల పర్యటించి రైతుల పంట నష్టాలను పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు. పరిహారం గతంలో ఎక్కడా ఎన్నడు ఇవ్వనంతగా ఎకరాకు రూ. 10వేలు ఇస్తామని ప్రకటించారు. ఈ నస్టాలు రైతులు మరిచిపోకముందే మరోసారి వడగండ్లు అకాల వర్షాలు కురవడం దురదృష్ణమన్నారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని, స్వయంగా క్షేత్రఆలకు వెళ్లి రైతులతో మాట్లాడి పంట నష్టాలను అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష పంట నష్టాల పరిశీలనలో మంత్రి ఎర్రబెల్లితో పాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అడీషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, వ్యవసాయ శాఖ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జియో బిపి పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జియోబీపీ పెట్రోల్ బంక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యకులు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. తొలిత వారికి నిర్వాహకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్ బంకును సేవలను వాహన దారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన ఉసిల్ల ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో సీతంపేట ఉపసర్పంచ్ నాగభూషణం మృతురాలి కుటుంబానికి రూ. 24కేజీల బియ్యం, రూ. 2వేలు నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండేరు వెంకటేశ్వర్లు, బండారు రాజయ్య, కొండేరు కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్లు గుడి కందుల మంగతాయారు, పూస నవ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుండారపు రాంబాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ సంతోష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని బాధిత కుటుంబానికి రోటరీ క్లబ్ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన నడికుడి గ్రామపంచాయతీ డీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలకు భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు, కొంత నగదును అందించారు. డీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం ఎర్రయ్య, కారం మంగరాజు, వెంకటేష్, లక్ష్మీపతిలకు చెందిన పూరిళ్ళు ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న భద్రాచలం రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎం.సుధాకర్‌రెడ్డి, అధ్యక్షుడు వీసం వసంతరావు, పలువురు సభ్యులు డీ.కొత్తగూడెం గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించి స్థానిక సర్పంచ్ తెల్లం రామకృష్ణ చేతులమీదుగా నిత్యావసర సరుకులకు అందించారు. సుమారు రూ. 20వేల నిత్యావసర సరుకులు రూ. 16వేల నగదును బాధిత కటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ సాగర్, పాస్ట్ ప్రెసిడెంట్ యశోద రాంబాబు, మధుసూదన్‌రావు, బీ.నర్సింహారావు, కే.రామరాజు, చలపతి, ఎస్కే పాషా, సీపీఐ నాయకులు నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామానికి చెందిన సోందె చిన్నవీరయ్య (50) పురుగు మందు సేవించి ఆదివారం మృతిచెందాడు. మృతుని కుమారుడు రామకృష్ణ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి .. మృతుడు చిన్న వీరయ్య మధ్యానికి బానిస అయ్యి ప్రతి రోజు త్రాగి ఇంటికి వచ్చేవాడని, ఆరోగ్యం పాడవుతుందని కుటుంబసభ్యులు మందలించినా తాగుడు మానడం లేదని ఈ క్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాగిన మత్తులో పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని చుట్టుపక్కల వాళ్లు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించగా దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వీరయ్య మృతిచెందినట్లు మృతుని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నాడు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిడుగుపాటుకు ఆరు పశువులు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం గ్రామానికి చెందిన పలువురు రైతులకు చెందిన ఆరు పశువులకు పిడుగుపాటుకు మృతిచెందాయి. ఆదివారం ఉదయం దుమ్ముగూడెం మండలంలో భారీ గాలి, వాన, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో గౌరవరం పరిసర ప్రాంతాలలో పిడుగు పడగా మేత మేస్తున్న ఆరు పశువులు అక్కడికి అక్కడే మృతిచెందాయి. గౌరవరంకు చెందిన శీలం రాజేష్‌కు చెందిన మూడు ఆవులు, శీలం కన్నయ్యకు చెందిన ఒక ఆవు, సున్నం సమ్మయ్యకు చెందిన ఒక ఆవు, తాటి గంగరాజుకు చెందిన ఒక ఆవు, పిడుగుపాటుకు మృత్యువాత పడ్డాయి. ఆరు పశువులు మృత్యువాత చెందడంతో సంబందిత రైతులు లభోధిబోమంటున్నారు. ఈ పిడుగుపాటు వల్ల సుమారు రూ. 4లక్షలు ఆస్తి నష్టం సంబవించినట్లు స్థానికులు భావిస్తున్నారు.

# మూఢవిశ్వాసాలను నెలకొల్పే పాలకుల మతతత్వ విధానాలను మానుకోవాలి

## ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మూఢవిశ్వాసాలను నెలకొల్పే పాలకుల మతతత్వ విధానాలను మానుకోవాలి ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. స్థానిక నర్సంపేట పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఏఐఎఫ్‌డిఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వరంగల్ జనరల్ బాడి సమావేశం మార్త నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నూతన విద్య విధానం పేరుతో గతంలో శాస్త్రీయ అవగాహన కలిగిన పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయమైన భావాలను విద్యార్థుల్లో చొప్పించేందుకు మోడి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని అందుకు ప్రత్యేక ఉదాహరణ డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగించడం అని వ్యక్తి స్వేచ్ఛను హరిస్తూ సమాజాన్ని కులమత ఆచార వ్యవహారాల పేరిట చీల్చేస్తున్నారని తద్వారా తమ రాజకీయ లబ్ధి పొందడం కోసం ఇచ్చిన చీల్చేస్తున్నారని తద్వారా తమ రాజకీయ లబ్ధి పొందడం కోసం ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజలపై భారాలను మోపడం దొడ్డి దారిన జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే విధానం ఒకే పార్టీ అంటూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని ఎద్దేవా చేశారు. ఉపాధిని ఇవ్వని విద్య ఎందుకు పనికిరానిదని ఆ కోవలో ఉపాధి కల్పింఏందుకు పాలక పార్టీలు పని చేయాలని నాణ్యమైన విద్య ఉపాధి దేశ భవిష్యత్తు కోసం విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, అధ్యక్షులు గూడ సాయిరాం, జిల్లా గర్ల్స్ కన్వీనర్ గనిపాక బిందు, డివిజన్ సభ్యులు వంశీ, గీత, అంజలి, బాబా, రవళి, ఐశ్వర్య, సింధు, రేష్మ, రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం



నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని కోరె రేవంత్‌రెడ్డిపై తప్పుడు విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకోమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అన్నారు. తొమ్మిది సంవంత్సరాల నుంచి నిటారుగా తెలంగాణ ప్రజల వైపు నిలబడి ప్రశ్నించిన ఏకైక గొంతుక ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తి, తన పోరాట ప్రతిపటిమనే తనను ప్రజా నాయకుడిగా చేసిందన్నారు. ఈటల నీ లాలూచి రాజకీయం చేసే నీకు ఆత్మగౌరవం గురించి ఏమి తెలుసు, కొట్టకోసం పేదోడి పొట్టగొట్టి బ్రతికిన నీరు నీతులు మాట్లాడితే ఎట్లా రాజేంద్ర, కేసిఆర్‌ను ప్రసన్నం చేసుకోవడానికి చిల్లర వేషాలు వేసి ప్రతిపక్ష నాయకుడిని బలహీణ పరిచే వ్యాఖ్యలు చేయటమే నీ చిల్లర రాజకీయాలకు నదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తు ఉండరు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన దొంతి



నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో ముల స్వప్న, ఉపేందర్ దంపతుల కూతురు సాత్విక సారి ఫంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, లావుడియ తిరుమల్, ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముద్దునూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని ముద్దునూరు గ్రామంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఎన్ఐటి నిట్ వరంగల్ ఇనిస్టిట్యూట్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 200 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు డాక్టర్ అంచూరి కార్తిక్ చేశారు. బీపీ, షుగర్, రక్తపోటీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉచిత వైద్య శిబిరాలకు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ విద్యార్థి సంక్షేమ పులి రవికుమార్, డా.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఈ నెల 25న జరిగే బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నర్వహించి ఇదే రోజు నర్సంపేటలో జరిగే నియోజకవర్గ స్థాయి ప్లీనరి సమావేశానికి కదలుదాం అని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్డుగల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఏర్పడిన ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ అని ప్రస్తుతం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాంతీయ పార్టీ నుండి జాతీయ పార్టీగా మారుస్తూ భారత రాష్ట్ర సమితిగా పేరు పెట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మంగళవారం జరిగే పార్టీ ప్లానరీ సమావేశానికి మండలం నుండి 800ల మందికి ఆహ్వానం ఉందని ఇందులో క్రియాశీల సభ్యులు, సీనియర్ నాయకులు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, సర్పంచ్‌లు మామిండ్ల మోహన్‌రెడ్డి, ఊరటి అమరేందర్, నాయకులు, మామిండ్ల చిన్న మోహన్‌రెడ్డి, చేరాలుగౌడ్, రాములు, క్లస్టర్ ఇంచార్జిలు శివాజీ, హరినాత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

# బాలికల పాఠశాలలో పురుషులకు అవకాశం కల్పించాలి



నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల పాఠశాలలో టీచర్ నోటిఫికేషన్ మహిళలకు ప్రాధాన్యతతో పాటు వుమెన్స్ పాఠశాలలో పురుషులకి కూడా అవకాశం కల్పించాలని ఎబీఎస్ఎఫ్ కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి జీవోలో 80శాతం మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పురుషులకి 20 శాతం ఇవ్వడం ఎంత వరకు సమంజసమనిఅ న్నారు. ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గురుకుల పాఠశాల నోటిఫికేషన్‌లో మహిళలకి 33 శాతం ఇచ్చి గర్ల్స్ స్కూల్లో కూడా పురుషులకి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. లేని పక్షంలో విద్యార్తి సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

# డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భలోపేతం, పార్టీని వివిధ వర్గాల్లో విస్తృత స్థాయిలో వ్యాపింపచేస్తూ బూత్ స్థాయి నుండి బలోపేతం చేస్తూ, నాయకత్వాన్ని తదుపరి తరాల్లో, యువతలో బలోపేతం చేసేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ప్రోత్సహిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా క్రీయాశీకల పాత్ర పోషించేందుకు ఎఐసిసిసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని వివిద స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 12 ఎస్టీ నియోజకవర్గల్లో ఆ అసెంబ్లీ కోఆర్డినేటర్‌లను నియమించింది. అందులో భాగంగానే డోర్నకల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నీయకుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డిని నియమిస్తూ ఎఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శివరావు ఈ మేరకు ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఈ నెల 25వ తేదిన నర్సంపేటలో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ ప్లీనరి సమావేశానికి నెక్కొండ మండలం నుండి గ్రామ గ్రామాన అధిక సంఖ్యలో తరళి బిఆర్ఎస్ జెండా ఎగురవేసి, భారీ ర్యాలలో పాల్గొనాలని బీఆర్ఎస్ ప్లీనరిని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్ము రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా బసవేశ్వరుడి జయంతి వేడుకలు

**భక్తికన్నా సత్ప్రవర్తనే ముఖ్యం**

**శివుడే సత్యం,నిత్యం,శివుడికి రూపం లేదు**

**బసవేశ్వరుడి బోధనలే లింగాయత్ ధర్మం**

**బిసి వెల్ఫేర్ ములుగు జిల్లా అధికారి సిడం లక్ష్మణ్**

**ములుగు జిల్లా జేఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్**



ములుగు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : బసవేశ్వరుడి జయంతి వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో బిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ సిడం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. విశ్వగురువు బసవేశ్వరుడి జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపేందుకు తీర్మాణించిన క్రమంలో ములుగు లో జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల భిక్షపతి గౌడ్, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల సత్యేంద్రం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల్లో భక్తికన్నా సత్ప్రవర్తన ముఖ్యమని, మనుషులందరు ఒక్కటేనని, కులాలు ఉపకులాలు లేవని, శివుడే సత్యం, నిత్యం, శివుడికి రూపం లేదని ఆయన అనా న్నరు. కర్ణాటకలోని బాగేవాడి లో జన్మించిన విశ్వ గురువు చేసిన బసవేశ్వరుడి బోధనలే లింగాయత్ ధర్మమని ఆయన పేర్కొన్నారు. రాజ్య పాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూనే బసవన్న వచన సాహిత్యంతో ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేశాడని తెలిపారు. వీరశైవ మతానికి తిరిగి పట్టం కట్టిన బసవని ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి ఆధ్ర ప్రదేశ్ లోను వ్యాప్తి చెందినదని తెలిపారు. బసవేశ్వరుడు స్థాపించిన అనుభవ మండపం ఇప్పటి పార్లమెంట్ తరహాలో ఉండేదని, అందరి సమస్యలు విని పరిష్కరించేవారని పేర్కొన్నారు. ఆ రోజుల్లోనే కులమతాలకతీతంగా బసవేశ్వరుడు తన చేతుల మీదుగా వర్ణాంతర వివాహం జరిపాడని, అది ఆనాటి సాంప్రదాయ వాదులకు నచ్చలేదని, తీవ్ర వ్యతిరేకతకు దారిసిందని, నూతన దంపతుల హత్యకు దారితీసిందని లక్ష్మణ్ తెలిపారు. బసవేశ్వరుడి బోధనలనే పాల్కురికి సోమనాథుడు తెలుగులో బసవపురాణంగా రాశాడని ఆయన వివరించారు. వీరశైవ లింగాయత్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 10 కోట్లతో ఎకరం స్థలాన్ని కేటాయించి, రూ. 1 కోటి నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ శివుడంటే ఒక కనిపించని శక్తి అని విగ్రహారాధనను బసవేశ్వరుడు వ్యతిరేకించాడని, శివుడే సర్వేశ్వరుడని, శివుడిని మించిన వాడులేడని ఆయన తెలిపారు. దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదని, దేహమే దేవాలయమని, శ్రమను మించిన సౌందర్యం లేదని ఆయన పేర్కొన్నారు. కల్లలనాడకు, కోప గింపకు, ఆత్మస్తుతి, ఎ విడువు అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మేంద్ర స్వామిలో విప్లవాత్మక మార్పు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుడే కారణమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీయుడబ్ల్యుజెయు సభ్యురాలు పెండ్యాల ఇందిరా దేవి, గుట్టమీది మునలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు సరిత, జీవన్, విజయ్ కుమార్, కె. ఐలయ్య, రేణుక, జీ. గోపాల్ వారి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూపీ ముస్లింలపై ఆటవిక చర్యలు ఆపాలి

**తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్**

**సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య యాదవ్**



వెంకటాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ఉత్తర ప్రదేశ్ లో ముస్లిం లపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ఆటవిక చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యేసబోయిన సాంబయ్య యాదవ్ అనా న్నరు. వెంకటాపూర్ మండల కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక అత్యవసర సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హజరైన అరుణ్ కుమార్, సాంబయ్యలు మాట్లాడుతూ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ నియంత్రత్వ పోకడల వలన రోజు రోజుకు ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, ఇదే విధానం కొనసాగితే అణగారిన కులాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు, దళిత బహుజన ముస్లిం మైనార్టీ ఆదివాసీ గిరిజనులకు దేశంలో భవిశ్యత్తు ప్రమాదకరంగా ఉంటుందని వారు ఆవేదన చెందారు. దేశంలో ప్రజాస్వామిక రాజ్యాంగ నియమాలు అమలులో ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం గా కలిసి మెలిసి ఉండాలి న్న దగ్గర ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం యొక్క ఒంటెద్దు పోకడలతో ముస్లిం లపై ఆటవిక చర్యలు చేస్తూ కాల్చి చంపుతున్నారని, ఇది దుర్మార్గపు చర్యని అన్నారు. బ్రహ్మనిజం ముసుగులో అరాచకాలు సృష్టిస్తున్న రౌడీ ముఖలకు ప్రభుత్వమే ఆశ్రయం కల్పించి ముస్లింలపై దాడులు చేయడం అప్రజాస్వామ్యమని వారు తెలిపారు. మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్ 4 శాతం రద్దు చేసి జాట్లు మరాఠీలకు రిజర్వేషన్ లను పెంచటం వలన ముస్లింల అభివృద్ధి జరుగడంలేదని వారు ఆవేదన చెందారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి కొంతం రాజన్న ముదిరాజ్, ముదిరాజ్ న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు శానబోయిన వెంకటయ్య, నాయకులు బొంతల శ్రీనివాస్ యాదవ్, బొంతల శ్రీకాంత్ యాదవ్, చిర్ర శోభన్ గౌడ్, ఎండీ . రబ్బానీ, ఎండీ చొటేమియా తదితరులు పాల్గొన్నారు.

# కుమారస్వామిని పరామర్శించిన బాదం ప్రవీణ్



వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవా ర్త: వెంకటాపూర్ మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడిగందుల కుమారస్వామి తండ్రి కృష్ణయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని కుమారస్వామికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ్‌రామ్‌నాయక్, స్థానిక ఎంపీటీసీ తోగరు అశోక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోవిందు రాజ్‌కుమార్, యువజన విభాగం ములుగు మండల అధ్యక్షులు బైకాని సాగర్, గ్రామ యువజన నాయకులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం..!

**-జిల్లా వ్యాప్తంగా మండలాలలో పర్యటించి అందరిని కలుసుకుంటాం**

**-జిల్లా కేడర్‌ను అన్ని వర్గాల మహిళలను నియమించిన సీతక్క**

**-జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోలెబోయిన సృజత**



తాడ్వాయి, ప్రభాతవార్త : మారుమూల గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని అందుకోసమే మహిళలకు పెద్ద పీట వేసిందని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన అన్నారు. ములుగు నియోజకవర్గంలో, ములుగు జిల్లా కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లాలోని 9 మండలాలకు చెందిన మహిళలందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ .. సీనియార్టీని అనుభవంలోకి తీసుకుని ఆయా మండలాలకు చెందిన మహిళలను జిల్లా క్యాడర్‌లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేశారని పోలెబోయిన సృజన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గడిచిన పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అంచెలంచెలుగా మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పంపించి సేవలందించినట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కాక ముందు మండల స్థాయిలో పనిచేసేదని, తెలంగాణ వచ్చాక ఉమ్మడి జిల్లా వరంగల్‌లో జిల్లా క్యాడర్‌గా తమను నియమించడంతో అన్ని మండలాలకు చెందిన మహిళలను ఏకతాటిపై తీసుకువచ్చి అనేక విషయాలను అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా క్యాడర్ ప్రెసిడెంట్‌గా తనను నియమించారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మండలాల్లో పర్యటించి అందరిని కలుసుకుంటామన్నారు. అందరి సహకారంతోనే తమ లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధికి తీసుకువస్తామన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్‌గా రేగా కళ్యాణి

**-వెనుక బడిన ఏజెన్సీకి ప్రగతి బాటలు వేయిస్తాం**



తాడ్వాయి, ప్రభాతవార్త : జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క తనదైన శైలిలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. ఆయా మండలాలకు పార్టీలో చురుకుగా పాల్గొని ముందడుగు వేస్తున్న మహిళలను గ్రహించి పదవులు కేటాయిస్తున్నారు. ఈ క్రమంలోనే బ్లాక్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేశారని, రేగా కళ్యాణి తెలిపారు. నాలుగు రోజులుగా జిల్లా కేంద్రంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశంలో సీతక్క పలు విషయాలను వెల్లడించారు. ఈ క్రమంలోనే సమావేశంలో తనను పిలిచి నాలుగు మండలాలకు బ్లాక్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేశారని తెలిపినట్లు అన్నారు. తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాలకు బ్లాక్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేస్తూ సామాజిక, ఆర్థికంగా రాజకీయ రంగాలలో వెనుకబడిన మండలాలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాలని అన్నారు. అంతేకాకుండా రాజకీయ పరంగా మహిళలను చైతన్యం చేసి సాధికారత సాధించే దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. కామారం సర్పంచ్‌గా పనిచేస్తున్న తనకు ఈ బాధ్యతలు అప్పగించడం కృతజ్ఞత భావంగా చూస్తున్నామని తెలిపారు. నా భుజాలపై బాధ్యతను పెట్టినందు వలన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీతక్క అడుగు జాడల్లో నడుస్తూ మహిళలకు చైతన్యం చేస్తామని తెలిపారు.

# క్వార్టర్స్ లేక గని కార్మికుల ఇబ్బందుల

## నిర్మించిన క్వార్టర్స్ ను ఇతరులకు కేటాయింపు..?

## గని కార్మిక కుటుంబాలపై అద్దె భారం

## క్వార్టర్స్ కేటాయింపు విషయంలో రగడ...?




**భూపాలపల్లి, ఎప్రిల్23, ప్రభాతవార్త**

సింగరేణి పరిశ్రమలో ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను కార్మికేతరులకు కేటాయించటం పట్ల వివాదం నెలకొంది. గతంలో కార్మికేతరులకు కేటాయించగా తాజాగా నిర్మించిన రామప్ప క్వార్టర్స్ ను సైతం కార్మికులకు కాకుండా ఇతరులకు కేటాయిస్తున్నట్లు వదంతులు రావటం వివాదస్పదంగా మారింది. ఓ వైపు సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను వారికి కేటాయించకుండా ఇతరులకు కేటాయించటం వలన ఆర్థికంగా నష్టపోతున్నట్లు గని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అద్దె ఇండ్లలో ఉండటం వలన వేలాది రూపాయలను నష్టపోతున్నామని వాపోతున్నారు. సోమ్ము ఒకరిది, సోకు ఇంకోకరిది అన్న చందంగా సింగరేణిలో కొనసాగుతుందని అంటున్నారు.

### జిల్లా ఏర్పాటుతో కార్మికుల కష్టాలు మొదలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాను 2016లో ఏర్పాటు చేయగా అప్పటినుండి సింగరేణి కార్మికులకు కష్టాలు వచ్చి పడ్డాయి. సింగరేణిలో కార్మికుల సౌలభ్యం కోసం నిర్మించిన క్వార్టర్స్ , కమ్యూనిటి హాల్స్, ఇతర భవనాలను జిల్లా కార్యాలయాల కోసం తీసుకోవటం జరిగింది. మంజూర్‌నగర్ ఇల్లందు క్లబ్ హౌజ్ పక్కన గల భవనం జిల్లా కలెక్టర్ కార్యాలయం కోసం, గనుల వృత్తి శిక్షణ కేంద్రంను జిల్లా పోలీస్ కార్యాలయంకు, కమ్యూనిటి హాల్‌ను ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ విభాగంకు, బిఆర్ అంబేద్కర్ స్టేడియంతో పాటు ఇతర అతిథి గృహాలను సింగరేణి సంస్థ నుండి తీసుకోవటం జరిగింది. దీంతో పాటు జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల కోసం 137 క్వార్టర్స్ ను సింగరేణి నుండి తీసుకున్నారు. 2016 నుండి సింగరేణి నుండి తీసుకున్న క్వార్టర్స్ కు ప్రభుత్వం కిరాయి కింద సుమారు 2 కోట్లు చెల్లించాల్సి ఉంది. సింగరేణి నుండి తీసుకున్న క్వార్టర్స్ లో అలాట్‌మెంట్ చేసిన వారు కాకుండా అదే డిపార్ట్‌మెంట్‌కు చెందిన కింది స్థాయి సిబ్బంది, ఉద్యోగులు నివాసం ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కేటాయింపు ఒకరికి చేస్తే మరోకరు కిరాయికి ఉంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఇంటి కిరాయి బకాయిలను సైతం సింగరేణికి చెల్లించకుండా జాప్యం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### అద్దె ఇండ్లలో సింగరేణి కార్మికులు

భూపాలపల్లి ఏరియాలో 5500 మంది కార్మికులు, అధికారులు ఉండగా, అందులో 3400 మందికి మాత్రమే గృహవసతి కల్పించారు. అందులో 500 మందికి ఎటువంటి సౌకర్యాలు లేని బ్యారక్స్ లలో కార్మికులు నివాసం ఉంటున్నారు. 2018లో బ్యారక్స్ లో నివాసం ఉంటున్న కార్మికులకు తగిన సౌకర్యాలు లేవని, రెండు బ్యారక్స్ కలిపి ఒక క్వార్టర్‌గా మార్చాలని కార్పోరేట్‌కు ప్రతిపాదనలు పంపారు. అయినప్పటికి దిక్కులేని పరిస్థితిలో అట్టి క్వార్టర్స్ లో 500 కార్మిక కుటుంబాలు మగ్గుతున్నారు. అందులో ఇప్పటికే 137 క్వార్టర్స్ ను కార్మికేతరులకు కేటాయించారు. తాజాగా రామప్ప కాలనీ పేరుతో 994 క్వార్టర్స్ నిర్మాణం చేపట్టగా ప్రభుత్వ అధికారుల కన్నుపడి కేటాయించాలని సింగరేణి అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. గణపురం మండలంలో నిర్మిస్తున్న జ్యోతిరావుపూలేలో పనిచేస్తున్న స్టాఫ్‌కు తాత్కాలికంగా కొన్ని క్వార్టర్స్ కేటాయించాలని, అదే విధంగా కొంత మంది పోలీస్, ఇతర అధికారులకు కేటాయించాలని కోరినట్లు సమాచారం ఉండటంతో సింగరేణి కుటుంబాల్లో నిరసన నెలకొంది.

### నిరసన దిశగా సింగరేణి ఉద్యోగులు

సింగరేణి ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్స్, ఇతర భవనాలను ఇప్పటికే ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులకు కేటాయించగా రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను కేటాయించరాదని కోరుతూ ఇటీవల సింగరేణి అధికారుల సంఘం ఆద్వర్యంలో భూపాలపల్లి ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా బీఎంఎస్, ఐఎన్‌టియుసి సంఘాలు సైతం కార్మికేతరులకు కేటాయించరాదని డిమాండ్ చేస్తుండగా, టీబీజీకేఎస్ నాయకులు మాత్రం మే 3న కార్మికులకు రామప్ప క్వార్టర్స్ కేటాయించటం జరుగుందని, కొన్ని కార్మిక సంఘాలు చేస్తున్న ఆరోపణలు సరికాదని ప్రకటించారు. ఈ క్రమంలో భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ అలాట్‌మెంట్ వివాదస్పదంగా మారింది.

### ఎందుకు ప్రభుత్వ శాఖలకు కేటాయిస్తున్నారంటే

భూపాలపల్లి ఏరియాలో నూతన గనుల ఏర్పాటు, విస్తరణ తదితర అంశాలు భూసేకరణతో ముడిపడి ఉన్నందున ఇందుకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఆయా శాఖలు సహకరించాల్సి ఉంది. ఈ నేపద్యంలో వారితో సత్సంబదాలను కొనసాగించాలన్నా, భూపాలపల్లి ప్రాంతం విస్తరించాలన్నా సమన్వయం అవసరమని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

### త్వరలో కార్టర్స్ అలాట్‌మెంట్ చేస్తాం.... బళ్లారి శ్రీనివాసరావు, భూపాలపల్లి ఏరియా జీఎం



రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను సింగరేణి కార్మికులకు త్వరలో కేటాయించుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నాం. సంస్థ అవసరాల ప్రకారం ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనలు, అవసరాలను సింగరేణి ఉన్నతాధికారులు గుర్తించి తగు సూచనలు చేస్తే పరిగణలోకి తీసుకుంటామని వెల్లడించారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్దిలో ప్రభుత్వ శాఖల సహాకారం అవసరమని అన్నారు.

# సెల్‌ఫోన్ పోయిందా... ఇలా చేయండి

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** సెల్ఫోన్ పోయిందా... అయితే టెన్షన్ పడకండి... వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి కొన్ని వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టోచ్చని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్దుల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించక పోయినా... ఎక్కడైనా పొగొట్టుకున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాద వర్ణణాతీతం ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) సెల్ఫోన్ పోయిన వెంటనే సీఆఐఆర్ వైబ్సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంతన తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పోలీస్ కమీషనర్ తెలిపారు.

# రమణీయం రామప్ప శిల్పాకళా సంపద

## సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, ఆర్అండ్‌బీ డీ.ఇ.గౌస్ మహ్మద్

## రామప్పను సందర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా కుటుంబ సభ్యులు

**వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త:**

ప్రపంచంలోనే అబ్బురపరిచే చారిత్రాత్మక కట్టడం రామప్పని, ఇక్కడి శిల్పకళా సంపద మనోహరమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, పరకాల ఆర్ అండ్ బీ ఇ. గౌస్ మహ్మద్ అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన అన్నయ్య పరకాల ఆర్ అండ్ బీ డి.ఈ.గౌస్ మహ్మద్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. ముందుగా వారిని ఆలయ సిబ్బంది సన్మానించారు. అనంతరం గైడ్ విజయ్ వారికి రామప్ప విశిష్టతను వివరించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, డి.ఈ.గౌస్ మాట్లాడుతూ.. శిల్పకలా నైపుణ్యాన్ని భావితరాలకు అందించే రామప్ప దేవాలయ ఎంతో గొప్పదని, ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దేవాలయానికి రామప్ప అని శిల్పి పేరు పెట్టడం ఈ ఆలయ విశిష్టతకు నిదర్శనమని తస్లీమా, గౌస్ అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ సరదాగా గడిపారు.



# సద్దుమణిగిన వివాదం

## గండ్ర దంపతుల చొరవతో నిలిచిన రాజీనామాల పర్వం

## ఎంఎల్ఎ నిర్ణయంకు కట్టుబడి పనిచేసేందుకు సుముఖత

**భూపాలపల్లి, ఎప్రిల్23, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి చొరవతో కౌన్సిలర్‌ల అవిశ్వాస తీర్మాణం, రాజీనామాల పర్వం సద్దుమణిగింది. గండ్ర దంపతులు భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్‌లతో వేర్వేరుగా మాట్లాడి వారి సమస్యలను విన్న అనంతరం వారి సూచనల మేరకు ఎంఎల్ఎ నిర్ణయంకు కట్టుబడి పనిచేస్తామని 20 మంది కౌన్సిలర్‌లు ప్రకటించటంతో వివాదం సద్దుమణిగింది. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డిలు రాజీనామా చేయాలని, లేని పక్షంలో అవిశ్వాసం ఎదుర్కోంటామని పేర్కొంటూ ఇటీవల 20 మంది కౌన్సిలర్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేశారు. దీంతో ఆగ్రహంకు గురైన ఎంఎల్ఎ వారి రాజీనామాలను తిరస్కరించినట్లు సమాచారం. అంతకుముందు 20 మంది బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్‌లు వారిపై అవిశ్వాసం ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించి అట్టి లేఖను జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు అందజేశారు. ఈ క్రమంలో 20 మంది కౌన్సిలర్‌లు తమ రాజీనామా లేఖలను క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని కలసి అందజేయగా తిరస్కరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముందుగా అవిశ్వాస తీర్మాణంను వెనక్కు తీసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ హామీ ఇచ్చినప్పటికి కౌన్సిలర్‌లు పట్టువదలకుండా ముందుగా వారితో రాజీనామాలు చేయించిన అనంతరం చర్చలకు వస్తామని పట్టుపట్టడంతో అర్ధాంతరంగా సమావేశం ముగిసింది. ప్రజలతో ఎన్నుకోబడిన తమకు మున్సిపాలిటి పరిధిలో తగు విధంగా ప్రాధాన్యత ఇవ్వటం లేదని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తగిన అవకాశం కల్పించటం లేదని పలుమార్లు ఇప్పటికే భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతికి పిర్యాదు చేసి విసిగి వేసారిన కౌన్సిలర్‌లు ఎట్టకేలకు అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరను కలసి అవిశ్వాసం ప్రవేశపెడుతున్నట్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన విశయం తెలిసిందే. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులు ఏక పక్ష నిర్ణయాలతో పాటు కౌన్సిలర్‌లను విస్మరించినందున అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డు కౌన్సిలర్‌లు ఉండగా మెజార్టీ స్థానాలు టిఆర్ఎస్ గెలవటంతో చైర్ పర్సన్‌గా సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్‌గా కొత్త హరిబాబును ఎన్నుకున్నారు. గత మూడేళ్ల నుండి మున్సిపాలిటికి సంబందించిన నిధుల విడుదల, ఆస్తిపన్ను, ఆదాయపు పన్ను, ఉద్యోగాల నియామకం వంటి అనేక విషయాల్లో కేవలం నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటి ఎన్నికల సమయంలో ఓటర్లను ఒప్పించి, మెప్పించి గెలిచిన అనంతరం కనీసం ఆయా వార్డులలో కనీస పనులను చేయలేని స్థితిలో ఉన్నామని, మున్సిపాలిటికి వచ్చే నిధులను ఏక పక్షంగా తమకు నచ్చిన కాంట్రాక్టర్‌లకు అప్పగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గతంలో ఎంఎల్ఎ దంపతుల దృష్టికి తీసుకుపోవటం జరిగిందని కౌన్సిలర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో అప్పులు చేసిన తమకు కనీసం గుర్తింపు లేకపోవటం పట్ల తమ భాదను వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో కౌన్సిలర్‌ల ప్రమేయం లేకుండా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ తమ దగ్గరికి వారికి కేటాయించటం జరిగిందని ఆరోపించారు. అటువంటప్పుడు తాము ప్రజలకు అర్హత కలిగి పేదలైన వారికి ఎం సమాదానం చెబుతామని వారు ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం మున్సిపాలిటి పరిధిలోని 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల జాబితాను మున్సిపల్ అధికారులు నోటీస్ బోర్డుపై వేయగా అప్పటినుండి నిరసన సెగలు ప్రారంభం అయ్యాయి. చిలికి చిలికి గాలివానలా మారి ఎట్టకేలకు అవిశ్వాసంకు దారితీసింది. పార్టీ కార్యక్రమాలతో పాటు, మున్సిపాలిటి పరిధిలో జరిగే పలు కార్యక్రమాలకు పిలిచిన వారు ఎట్టకేలకు అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకుండా అనర్హత కలిగిన వారికి కేటాయంచటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్‌లు సోమవారం సమావేశం నిర్వహించి అవిశ్వాసంకు నిర్ణయం తీసుకున్నారు. లబ్ధిదారుల జాబితా విషయంలో తమ వార్డులలో కనీసం తమను



సంప్రదించకుండా ఏక పక్షంగా జాబితాను రూపోందించటం జరిగిందని ఆరోపిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న ఈ వ్యవహారం చిలికిచిలికి గాలివానలా వ్యాపించి రాష్ట్ర రాజధానికి చేరింది. ఈ విషయం భూపాలపల్లి ఎంఎల్ఎకు తలనొప్పిగా మారింది. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 18 పిర్యాదులు అందగా మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు.

### కౌన్సిలర్‌లతో సంప్రదింపులు..బుజ్జగింపులు

పార్టీకి రాజీనామా చేసిన, అవిశ్వాసంకు డిమాండ్ చేసిన 20 మంది కౌన్సిలర్‌లతో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఒక్కొక్కరితో రహస్యంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఏక పక్షంగా ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని గండ్ర దంపతులు కౌన్సిలర్‌లకు హితవు పలకటంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్‌లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని, ఈ విషంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పటంతో వివాదం సద్దుమణిగింది. ఈనెల 25న పార్టీ జండాఆవిష్కరణ కార్యక్రమాన్ని మున్సిపాలిటి పరిధిలో అదే విధంగా నియోజక వర్గ పార్టీ ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరు.

# వరి నీళ్లపాలు మామిడి నేలపాలు



వడగండ్ల వానతో రైతుకు తీవ్ర నష్టం

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23:

భీమదేవరపల్లి మండలం పరిధి వ్యవసాయ ఆధార ప్రాంతం దాదాపగా 500 ఎకరాల మామిడి తోటలో రైతులు సేద్యం చేస్తున్న క్రమంలో అకాల వడగండ్ల వానతో చేతికి అందిన మామిడి పంట నేలరాలి పోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. గల నాలుగు మామిడి తోటతో సాగుచేస్తూ ఎరువులు చల్లుతూ మామిడి తోటను కాపాడుకుంటూ అనుక్షణం కంటి రెప్పల కాపాడుకుంటున్న తరుణంలో అకాల వర్షం వడగండ్ల వానతో చేతికి వచ్చిన మామిడి పంట నేల రావడంతో దిక్కుతోచని సిత్థిలో అయోమయంలో ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. సాగు చేసిన వరి ధాన్యం చేతికి రావడంతో కల్లాల దగ్గర ఆరబోసి మద్దతు ధర కోసం ఎదురు చేస్తున్న రైతు ఆశలను అడియాశలు చేసిన వడగండ్ల వానకు రైతులు కుమిలిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజ్యంగా కొలుస్తున్న ఈ ప్రభుత్వాలు రైతులు ఆదుకోవాలని కోరుతున్నారు.




## ఫ్లెక్సీ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీపతి రవీందర్ గౌడ్



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:

మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ప్రవీణ్ ఫ్లెక్స్ పెంటర్ ను సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, స్థానిక ఎంపీటీసీ కడారి రాజు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఏ శుభకార్యానికైనా ఫ్లెక్సీలు అచ్చు వేయించాలంటే ఇబ్బందిగ ఉండేదని ప్రస్తుతం మండల కేంద్రములో ప్రవీణ్ ఫ్లెక్స్ అందుబాటులో ఏర్పాటు చేయడం అనందమని అన్నారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీ సెంటర్ ను ఏర్పాటు చేసిన నవీన్‌ను రవీందర్ గౌడ్ అభినందించి ప్రముఖులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలే మహేందర్ శేష గిరి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీఫ్, బిజెపి నామకులు వెంకటేష్ యాదవ్, చిరంజీవి ప్రవీణ్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:

మండల కేంద్రలో పోలీసుల చల్లని నీటీని ప్రజల కోసం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణికులకు బాటసారులకు చల్లని నీళ్లు అందుబాటులో ఉండేందుకు ప్రజలు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్‌తో పాటు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్.ఐ పరమేష్ పోలీస్ లు బక్కయ్య వెంకన్న సోమేశ్వర్ తదితర పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టిజాబితాలో చేర్చాలి

ఖిలా వరంగల్, ఏప్రిల్23, ప్రభాతవార్త

వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలని సంఘం రాష్ట్ర అద్యక్షుడు శివరాత్రి ఐనమల్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై మాట్లాడుతూ.. వడ్డెరలను ఎస్టిలో చేర్చడం కోసం గత నాలుగు సంవత్సరాలుగా పోరాడుతున్న ఐనమల్లును అభినందించారు. రానున్న రోజుల్లో వడ్డెర్లను బిసి జాబితా నుండి తొలగించి ఎస్టి జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా వడ్డెరకులస్థులకు సంఘం భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎత్తరి గణేష్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, శివరాత్రి బిక్షపతి, కోశాధికారి నారాయణ, ప్రచార కార్యదర్శి చెన్నయ్య, వెంకటేష్, తిరుపతి, కరుణాకర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు ముక్కల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటల దిష్టిబొమ్మ దగ్ధం



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పైన బిజెపి నాయకులు ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలు సరికావాని భహిరంగ క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ ప్రదాన రహదారిపై ధర్న రాస్తారోకో నిర్వహించి ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్, సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, మండల యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్, గొడిశాల నరేష్, గొడిశాల నరేష్. గొడిశాల ప్రదీప్, సుకినే రాము, సుకినే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు

## యువజన విభాగంలో బైక్ ర్యాలీ

### యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్



వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:

మున్నూరు కాపు యువజన విభాగాన్ని తెలంగాణలోని అన్ని జిల్లాలో ఏర్పాటుచేసి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. హనుమకొండ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ఎన్నిక సందర్భంగా వరంగల్ నగరంలోని వివేకనంద జూనియర్ కాలేజ్ నుండి హనుమకొండ మాతా గార్డెన్ వరకు వరంగల్ జిల్లా యువజన అధ్యక్షులు కొరివి పరమేష్ చేపట్టిన విజయోత్సవ యాత్రను దేవయ్య పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటివరకు తెలంగాణలోని అన్ని జిల్లాలలో మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీలు ఏర్పాటు చేశామని ఇప్పుడు యువజన విభాగాన్ని బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాలు పర్యటించి నూతన యువజన జిల్లా కమిటీలు ఏర్పాటు చేయనున్నామని, దీంతో మున్నూరు కాపు సంఘం బలోపేతం అవుతుందని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, యువజన అధ్యక్షులు కొరివి పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ బండి కుమార్ స్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, మున్నూరు కాపు నాయకులు రాజనాల శ్రీహరి, హరి శంకర్, పెరుకారి శ్రీధర్, కనుకుంట్ల కుమార్, యువత తదితరులు భారీగా బైకులు కారులతో ర్యాలీగా పాల్గొన్నారు.

## గట్లు మల్లికార్జున స్వామి అలయంలో అపశృతి

### దర్శనానికి వచ్చిన భక్తులపై తేనేటీగల దాడి

వేలేరు ప్రభాతవార్త ఎఫ్రిల్ 23:



గట్టు మల్లన్న ఆలయానికి వచ్చిన భక్త జనాన్ని ఆలయ ప్రాంగణంలో తేనెటీగలు దాడి చేసిన దుర్ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆదివారం మల్లన్న ఆలయాన్ని దర్శించుకుని స్వామివారం దివ్య ఆశిస్సులు పొందడానికి వచ్చిన భక్త జనానికి చేదు అనుభవం మిగిలింది. మొక్కులు సమర్పించేందుకు వచ్చిన అభాగ్యులను తేనేటీగలు దాడి చేసి వెనక్కి పంపాయి. దైవదర్శనానికి వచ్చిన భక్తులపై ఒకే కుటుంబానికి చెందిన దాదాపు పది మందిని తేనెటీగలు కుట్టడంతో దైవ ఆగ్రహ సూచకమేనా లేదా మరి ఏదైనా గూడార్థం దాగి ఉందని స్థానికులు విస్లేస్తున్నారు. ఆలయ చరిత్ర ప్రకారం దర్శనానికి వచ్చిని వారు అశ్రద్ధతతో కల్మష హృదయం తప్పుచేసిన వారు అయితేనే తేనెటీగలు కుడుతాయని చరిత్ర చెబుతుంది. స్థానికులు అప్రమత్తమై 108కి సమాచారం అందించగా డా.శ్రీకాంత్ సలహా మేరకు మెడికల్ టెక్నిషియన్ దినేష్. ఫైలట్ దయాకర్ సహాయంతో ప్రధమ చికిత్స అనంతరం చికిత్సకోసం ఎంజిఎంకు తరలించారు.

## నేడు మార్ట్ ప్రారంభం



ఐనవోలు, మార్చి23, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నందనం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌సిఎస్ మార్ట్(సూపర్ మార్కెట్) నేడు ప్రారంభం కానుంది. ఈ మార్ట్‌లో నాణ్యమైన సరుకులు సరసమైన ధరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు లభించనున్నాయి. కాగా రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్. ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా మార్ట్‌ను ప్రారంభించనున్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి

కురవి, ఏప్రిల్23, ప్రభాతవార్త

అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో బలపాల, తదితర గ్రామాల రైతుల మామిడి తోటలను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులందరికి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం అందించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు మండలంలో పర్యటించి బాదితుల వివరాలు నమోదు చేసుకొని వారికి పంటనష్టం అందేవిధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, మౌలానా, అంజయ్య, బుచ్చయ్య, నష్టపోయిన రైతులు యామిని, నర్సింహరావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మాదవరావు, నగేష్, వీరభద్రం, శ్రీనివాసరావు, కేశవరావు తదితరులు ఉన్నారు.

# పంటనష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**- మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం మండలంలో శనివారం సాయంత్రం తమ్మడపల్లి, చిన్నరామంచర్ల, బచ్చన్నపేట, కొన్నె, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో కురిసిన అకాల వడగండ్ల వర్షంతో పంటనష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ సర్కార్ అని చెప్పుకునే ప్రభుత్వం పంట నష్టపోయినరైతులను వెంటనే ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, అన్నిరకాలుగా కౌలురైతులు నష్టపోతు న్నారని, కాంగ్రెస్ హోయంలో రైతులతోపాటు కౌలు రైతులను ఆదుకున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, మహిళ అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణువందన, కిసాన్‌సెల్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మండలకార్యదర్శి అల్వాల



ఎల్లయ్య, ఓబీసీ జిల్లా వైస్‌చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, కవ్వం రాజు, అల్వాల రమేష్, నల్ల మహేందర్, నిమ్మకరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్‌తో బీజేపీ బీఆర్ఎస్ గుండెల్లో దడ పుట్టింది



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా బీజేపీ, బీఆర్ఎస్ గుండెల్లో దడపుట్టిందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాదయాత్ర ఇన్‌చార్జి చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో వారు మాట్లాడారు. గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల వల్ల కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందని, మిగులు బడ్జెట్‌తోరాష్ట్రాన్ని అప్పగిస్తే అభివృద్ధి పేరుతో కమిషన్లు దండుకుని కేసీఆర్ కుటుంబ ఖజానా నింపుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో తొయ్యడం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ బిడ్డ ఎమ్మెల్సీ కవిత ఒక మహిళ అయ్యి ఉండి లిక్కర్ స్కామ్ చేయడం సిగ్గుచేటన్నారు. కవితను అరెస్టు చేయకుండా దోబుచులాడుతున్న బీజేపీ బీఆర్ఎస్‌లు దొందు దొందే అని అన్నారు. సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క ఈనెల 26,27న చేపడుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు, చిల్పూర్ మండలాల్లో కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని పాదయాత్ర జయప్రదం చేయాలని వారు కోరారు. సమాఏవశంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, టీపీసీసీ మాజీ మెంబర్ అమృతరావు, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు విజయమేరి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల నాయకులు మార్క శ్రీనివాస్, కోరుకొప్పుల మహేందర్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని కంచనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ఏగ్రేడ్ వరి రకానికి రూ.2060, సాధారణ వరి రకానికి రూ.2040 కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడం కోసం సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు, ఎస్సారెస్పీ పునర్జీవ పథకం, అదేవిధంగా 85వేల కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి ఎడారిగా ఉన్న తెలంగాణ సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అంతకుముందుగా రఘునాథపల్లి మండల పరిధివరకు ఎంఆర్ఆర్ నిధుల నుంచి రూ.1.07కోట్ల అంచనా వ్యయంతో బీటీరోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కేమడిరమ్య రాజు, సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్, మార్కెట్ డైరెక్టర్లు శివరాత్రిరాజు, ఎం.రాజు, పార్టీ కార్యదర్శి ముసిపట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
మండలంలోని ఇప్పగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో 1987-88 టెన్త్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆదివారం జరిగిన ఈ సమ్మేళనంలో వారు 35సంవత్సరాల తరువాత కలుసుకుని ఆనాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చదువు నేర్పిన గురువు వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం రఘుజీ, పీఈటీ ప్రమోద్‌రెడ్డి, పూర్వ విద్యార్థుల సమన్వయ కర్త బుర్ర హరికిషన్,ఆవుల రవీందర్‌రెడ్డి, ఆకుల నర్సింహారావు, జలేందర్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన వారాల

**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



మండలంలోని ఖిలా షాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు మేడె అశోక్‌కు ఇటీవల ప్రమాదానికి గురికాగా ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ రూ.5వేలు ఆర్థిసాయం అందచేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కావటి యాదగిరి, జిల్లా నాయకులు కావటి రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాగ సురేష్, ఎండి.గౌస్, నాయకులు సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## రజక వృత్తిదారుల సంఘం పోస్టర్ ఆవిష్కరణ



**జనగామ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ఆదివారం రజక వృత్తిదారుల సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న పెద్దఎత్తున రజకుల ర్యాలీ, బహిరంగ సభకు 30వ తేదీన 33జిల్లాల నాయకులతో మీటింగ్‌ఉంటుందని, రజక వృత్తిదారులకు ఎన్నో పోరాటాలు చేసి ఉచిత విద్యుత్‌సాధించినట్లు తెలిపారు. సంఘంలో 50ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, రజకులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పట్టణ అధ్యక్షుడు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు జనగామలో జరగడం సంతోషకరమని, ప్రతీ ఇంటికి ఇద్దరు లేదా ముగ్గురు హాజరవుతారని రజకుల తరుపున హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉల్లెంగుల రాములు, శివకుమార్, రాజు, చంద్రశేఖర్, అశోక్, వెకంటేశ్, చందు, శ్రీను, నరసింహ, యాదగిరి, మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుల ధర్నా

**- మద్దతు తెలిపిన బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



మండలంలోని పలు గ్రామాలలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు సంబంధిత రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రతీ ఒక్క రైతుకు న్యాయం చేయాలని డిమాండ్‌తో బచ్చన్నపేట చౌరస్తాలో ఆదివారం శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మద్దతుగా బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు నిలిచారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నష్టపరిహారంపై హామీ ఇచ్చినా రైతులు ధర్నా విరమించలేదు. స్వయంగా కలెక్టర్ వచ్చి నష్టపరిహారంపై హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

## రేషన్‌డీలర్ల గౌరవవేతనం సాధనసభను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**
ఈనెల 25న హన్మకొండలో జరిగే రేషన్‌డీలర్ల గౌరవ వేతన సాధన సభకు మండలంలోని రేషన్‌డీలర్లు పెద్దసంఖ్యలో తరలిరావాలని సంఘం మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ కమ్మగాని రమేష్, మండల శాఖ అధ్యక్షుడు బానోతు చత్రునాయక్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం దీర్ఘకాలికంగ రేషన్‌డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో దాటవేత ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రేషన్‌డీలర్ల జేఏసీ జూన్ నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తున్న క్రమంలో హన్మకొండలో జరిగే సభకు అధికసంఖ్యలో తరలిరావాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.వెంకటేశ్వర్లు, సిహెచ్.సోమేశ్వర్, రేణుక, రఘుపాల్, శోభారాణి, బాబు, సుగుణ, రామస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీపీ

కొడకండ్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : మండలంలోని గిర్నితండ, రామన్నగూడెం, రామవరం, నర్సింగపురం గ్రామాల్లో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ జ్యోతి, యాకన్న, రామోజీలు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో సీఎం కేసీఆర్ రైతులను అన్నివిధాలుగా ఆదుకు ంటున్నారని, రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషిచేస్తున్నా రని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తుం దని, రైతులకు వివరించారు. రైతులకోసం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మేటి సోమ రాములు, సర్పంచ్‌లు రాజ్‌కుమార్, మహేష్, లింగయ్య, శిరీష్, మల్లేష్, శ్రీలత సోమయ్య, ఎంపీటీసీలు కె.యాదమ్మ, చెంచు మణెమ్మ రాజిరెడ్డి, వీరసోములు, ఏపీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.



## నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులను అన్నివిధాల ఆదుకుంటామని జనగామ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని ఆలీంపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, కొన్నె, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, పడమటికేశ్వాపూర్ గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిపంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎవరూ ఆందోళనకు గురికావద్దని, నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య, మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, తహసీల్దార్ వినయ్‌లత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పటేల్‌గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



లింగాలఘణపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామంలో ఆదివారం రైతుధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ వర్క్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం కొనమని చెప్పినా సీఎం కేసీఆర్ రైతులకు నష్ట జరగకుండా రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకుండా ప్రభుత్వం ఏగ్రేడ్ ధాన్యంకు రూ.2060, కామన్‌గ్రేడ్ ధాన్యంకు రూ.2040లకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి దేవేంద్రమోహన్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, బోయిని రాజు, సోమిరెడ్డి, నరేష్, నాగిరెడ్డి, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పాలకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ పార్లమెంట్ పరిశీలకుడు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే అన్ని మండలాల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం అన్ని మండలాల్లో ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుని అంకిత భావంతో పనిచేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలలో ఆదరణ తగ్గలేదని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతు గ్రామస్థాయిలో పార్టీ సభ్యత్వాల నమోదును చేపట్టి పార్టీ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరు చొరవ తీసుకోవాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బలహీనవర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా పురోగతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు గట్టు ప్రసాద్‌బాబు, బయన భిక్షపతి, గణపురం ఎల్లయ్య, గుగులోతు రమేష్, పాశం యాకయ్య, పసులాది ఉపేందర్, యాకాంబ్రం, కదుడుల యాకయ్య పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలి



కొడకండ్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశం చారని మండల పార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సింది రామోజీ పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 25న మంగళవారం పార్టీజెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, రైతుబంధు మార్కెట్ కమిటీ దేవస్థాన కమిటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## పాలకుర్తిలో ఘనంగా బసవ జయంతి వేడుకలు



పాలకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డా.రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ హాజరై మాట్లాడుతూ బసవేశ్వరుని సంస్కరణలు చారిత్రాత్మకమైనవి అని అన్నారు. సామాన్యులను మాన్యులుగా సంభావించి సంబోధించిన సంప్రదాయం సదా ఆదర్శం అన్నారు. నేటి సమాజంలో బసవేశ్వరుని వచనాలను ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ పునః నిర్మాణంలో భాగంగా తీసి భద్రపరచని బసవేశ్వరుడి విగ్రహాన్ని త్వరలోనే మళ్లీ పునః ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునః నిర్మాణ కాంట్రాక్టర్, ధర్మకర్త నరసింహారెడ్డి, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, రాష్ట్ర అర్చక ఉద్యోగ సంఘం అధ్యక్షుడు డీవీఆర్.శర్మ, నాగరాజు, కె.వెంకటయ్య, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర, సైన్స్‌పై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండించిన టీఎస్‌యుటీఎఫ్

జఫర్‌గడ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి జీవ పరిణామ క్రమం పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడాన్ని ఇంకా చరిత్ర నుంచి మొఘులుల చరిత్ర గాంధీహత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగ జయప్రకాష్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ చర్య చరిత్ర, సైన్స్‌పై మత శక్తుల దాడిగా పేర్కొంటూ నూతన విద్యావిధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వం ధ్వంసరచన ప్రారంభమైందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నతశాస్త్ర సాంకేతిక విద్యాసంస్థలకు చెందిన 1800 మంది సైన్స్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు ఎన్‌సీఆర్‌టీ చర్యలను తప్పుపడుతు సంస్థ డైరెక్టర్‌కు లేఖలు వ్రాశారని, అభ్యుదయ ప్రజాస్వామిక వాదులు సైన్స్ ప్రేమికులు అందరు ఈ చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషా యీకరణ చేసే దిశగా తీసుకవచ్చి నూతన విద్యావిధానంలో ఈ అశాస్త్రీయ భావనలను, సిలబస్‌ను పొందుపరిచి మళ్లీ దేశాన్ని మధ్యయుగాల దిశగా తీసుకుని పోయి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన నేటి పిల్లలను మూఢత్వంలో ముంచివేసే కుట్ర చేస్తుందని విమర్శించారు.

## రెండురోజుల జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త : విశ్వవిద్యాలయ పీజీ కళాశాల సుబేదారి హన్మకొండలో రెండురోజుల జాతీయ సదస్సు ఈనెల 25, 26న సోషియో ఎకనామిక్ ఇంప్లికేషన్స్ ఆఫ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్ ఇండియా అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ సెమినార్ హాల్, విశ్వవిద్యాలయ కళాశాల సుబేదారి హన్మకొండలో నిర్వహిస్తున్నట్లు సెమినార్ సంచాలకులు, విశ్వవిద్యాలయ పీజీ కళాశాల సుబేదారి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పసునూరి అమరావేణి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ హాజరవు తారని, వరంగల్ ఎన్ఐటీ ఆచార్యులు ఆచార్య రశ్మి, విశిష్ట అతిథిగా హైదరాబాద్ ఐసీఎస్ఎస్ఆర్ సదరన్ రీజియన్ గౌరవ సంచాలకులు ఆచార్య బి.సుధాకర్‌రెడ్డి విచ్చేస్తారని, అతిథులుగా కామర్స్ విభాగ డీన్ ఆచార్య కె.రాజిరెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ చంద్రజైస్వాల్ హాజరవుతారని తెలిపారు.

# రేపు జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

పాల్వంచ, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం పాత పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇంచార్జిలు పాల్గొంటారని, బీఆర్ఎస్ గ్రామ, వార్డు శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, దేవాలయాల చైర్మన్లు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బరపటి వాసుదేవరావు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



# జనం కోసం మనం ఆర్థిక సహాయం

పినపాక, (ప్రభాతవార్త), ఏప్రిల్ 23: పినపాక మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి కిడ్ని వ్యాధితో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం మణుగూరుకు చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరు కృష్ణారెడ్డి రూ.10వేలు, భద్రాచలం పట్టణానికి చెందిన దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్, సరిత దంపతుల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం సహాయంగా అందజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన ఎడవల్లి

**- రన్నర్స్ టీమ్‌కు రూ.10 వేలు ప్రైజ్‌మనీ అందజేత**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండలం దంతెలబోర, గొల్లగూడెంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా శ్రమ కలుగుతుందని, దానివల్ల ఎముకలు, కండరాలపెరుగులు, మంచి రక్త ప్రసరణ, మీ వయస్సుకు తగ్గ బరువు, మెదడు, గుండె కూడా చక్కగా పనిచేస్తాయన్నారు. అనంతరం రన్నర్స్ టీమ్‌కు 10 వేల రూపాయల గిఫ్ట్ ప్రైజ్‌ను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, నాగరాజు, కిరణ్, మెంటం రాము తదితరులు పాల్గొన్నారు.

# కాలిపోయిన పంటకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి: కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో ప్రమాదశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన మొక్కజొన్న పంటకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎర్రగుంటలో దగ్ధమైన మొక్కజొన్న పంటను ఆదివారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో తహసీల్దార్ రంగా ప్రసాద్, విద్యుత్ ఏఈ మధుబాబు, వ్యవసాయశాఖ ఏఈవో భానులతో కలిసి ఆయన పరిశీలించారు. సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, సుమారు రూ.25 లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఆర్‌ఐ సోయం బిక్షమయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రైతులు సాంబశివరావు, నాగభూషణం, సత్యనారాయణ, మేకా శ్రీనివాస్, రత్నాజీ, బాధిత రైతులు, బీఆర్ఎస్ నాయకులు నవభారత్ ఆనంద్, మాలోత్ కోటి, సంజయ్‌నగర్ కమలాకర్‌లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన దీక్ష వాల్‌పోస్టర్లు విడుదల

పాల్వంచ, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త): ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ, దీక్షకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో వంద కార్లతో బయల్దేరాలని నిర్ణయించారని, కార్యకర్తలు, నాయకులు అందరూ తరలి రావాలని కోరారు. నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు పబ్లిక్ సర్వీసెస్‌ను కూడా కమిషన్లకు వదిలేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నరసింహారావు, చాంద్‌పాషా, పెంకి శ్రీనివాసరావు, లోగాని మురళి, చెరుకుపల్లి సూర్యకిరణ్, చంద్రగిరి సత్యనారాయణలు పాల్గొన్నారు.



# టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



డాక్టర్ గడల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు టీబీ పేషెంట్ల జీవితాలలో సంతోషం నింపాలని, వారు సమాజంలో గౌరవంగా తిరగాలని, వారి కుటుంబాల్లో చిరునవ్వులు పూయాలని గొప్ప మనస్సుతో నియోజకవర్గంలోని 260 మంది పేషెంట్లకు వీటిని అందించారు. 30 ట్రే ఎగ్స్, నెయ్యి, బియ్యం, పప్పును అందించారు. ఆరవ నెలకు సంబంధించిన కిట్లను శ్రీనగర్‌కాలనీలోని జనహిత ప్రాంగణంలో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో టీబీ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు, ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్ట కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, గడల నరసింహారావు, జీవీఆర్ ప్రసాద్, గుగులోత్ ప్రభాకర్, రాజు, బోడా వినోద్, టీబీ స్టాఫ్ బల్లా రాఫ్రాయెల్, డి.సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

కొత్తగూడెం, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ ఫోర్‌మెన్‌గా ఎంపికైన బి.పూర్ణచంద్రరావుకి, బదిలీపై హెడ్డాఫీస్‌కు వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ మాసం శ్రీనివాసరావుకు వీడ్కోలు పలికారు. సెక్యూరిటీ విభాగానికి బదిలీపై వచ్చిన మోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. పిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎస్‌వో రమణారెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ రామ సుబ్బారావు, రాజయ్య, జమేదార్ నారాయణమూర్తి, చంద్రశేఖర్, సెక్యూరిటీ గార్డులు హానోక్ రాజు, మైన రాజేష్, పి.విజయ్‌కుమార్, గులాం గౌస్, చంద్రమోహన్, వీరస్వామి, బి.కుమారస్వామి, అశోక్, వాసిరెడ్డి సురేష్, ధర్మరాజు, గోపి, రాజేశ్వరరావు, ప్రశాంత్, సంపత్, మల్లికార్జునరావు, సుబ్బారావు, మారుతమ్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీలో వీవోఏల సమ్మెకు మద్దతు తెలిపిన రమేష్ రాథోడ్

పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేస్తున్న ఏడవ రోజు సమ్మెకు గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ రాథోడ్ మద్దతు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 900 మంది, మండలంలో 60 మంది దాకా ఐకేపీ వీవోఏగా పనిచేస్తున్న వారికి రోజు వారి దక్కేది కేవలం రోజుకు వంద రూపాయలు మాత్రమే నని, నెలకు రూ.3600 గౌరవ వేతనం ఇస్తూ వారి శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు. వారి తొమ్మిది న్యాయమైన కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో పనిలేకుండా నేరుగా వ్యక్తిగత ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. అనురాధ, రమేష్, రమాదేవి, ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయండి

సుజాతనగర్, ఏప్రిల్ 23 - (ప్రభాతవార్త):



ఖమ్మంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సోమవారం జరగనున్న విద్యార్థి నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతా రాములు పిలుపునిచ్చారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిసూనత ఖమ్మంలో ఈ నిరసన దీక్ష జరగనుందని, సుజాతనగర్ మండలం నుంచి విద్యార్థి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగులు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలపాలని కోరారు.

# ఉమ్మడి గ్రామంలో చేపల పంచాయితీ

**-సొసైటికి సంబంధం లేకుండా లూటిచేసిన గడ్డిగూడెం వాసులు-తరతరాలుగా కలసి చెరువులో చేపలు పోస్తున్నాం:నడివాడవాసులు**

**-పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన చేపల లొల్లి**

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు నడివాడ గ్రామంలో గడ్డిగూడెం తండా ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉండేది. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా నడివాడ గ్రామం నుండి విడిపోయి నూతన గ్రామపంచాయతీగా గడ్డిగూడెం తండా ఏర్పాటైంది. అయితే ఉమ్మడి గ్రామం అయిన నడివాడ పరిధిలో ఉన్న చెరువు గడ్డిగూడెం తండా సమీపంలో ఉంది. గతంలో ప్రభుత్వం ముదిరాజ్‌లకు చెరువులపై ప్రత్యేక హక్కులు ఉండాలని లక్ష్యంతో జీవో తీసుకరాగా దాని ప్రకారం ముదిరాజ్‌లు మత్స్యశాఖ ద్వారా సొసైటిలను ఏర్పాటు చేసుకున్నారు. అయినా గడ్డిగూడెం తండాకు చెందిన వారు వీటిని పట్టించుకోకుండా మా గ్రామ సమీపంలోనే చెరువు ఉన్నది కావున చేపలు పట్టుకునే హక్కు



మాకే ఉందని, ఉమ్మడి నడివాడ గ్రామస్థులకు, ముదిరాజ్ సంఘానికి గాని సమాచారం ఇవ్వకుండా చేపలను పట్టుకున్నారు. గతంలో ఇదే విషయంపై ముదిరాజ్‌లు, కోర్టును కూడా ఆశ్రయించారు. అయినా గత 2,3సంవత్సరాల నుండి చేరువులో ఉన్న చెపల ద్వారా లొల్లి రెండు గ్రామాల మధ్య కొనసాగుతుంది. గతంలో ఉమ్మడి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పాత పద్ధతి విధంగానే చేపలను పట్టుకుందామని అందులో నడివాడ రైతులకు 25శాతం వాటా, ముదిరాజ్‌లకు 30శాతం, గడ్డిగూడెం తండా వాసులకు 25శాతం, గడ్డిగూడెం గ్రామస్థులకు 25శాతం ఇలా ఎవరికి ఇబ్బంది లేకుండా ఒప్పందం చేసుకొని ఇలాగే కొనసాగుదామని చర్చించుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరికి సమానంగా ఉండాలని చర్చించుకోగా ఆ క్రమంలోనే ప్రభుత్వం కులవృత్తుల వారికి సొసైటిల ద్వారా చెరువులపై హక్కులు కల్పించాలని జీవో తేగా అందులో గడ్డిగూడెం తండా వాసులకు 30శాతం, నడివాడ రైతులకు 15శాతం, ముదిరాజ్ కులస్థులకు 50శాతం చెరువుపై హక్కు కల్పించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. అయినా మళ్లీ గడ్డిగూడెంతండాకు చెందిన కొంతమంది వ్యక్తులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా చెరువులోని చేపలను పట్టుకోవడం జరిగిందని నడివాడ ముదిరాజ్‌లతోపాటు గ్రామస్థులు తెలిపారు. దీంతో ఆదివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేపల పంచాయతీ చేరింది.

## ఏజెంట్‌ల పరిరక్షణకై పోరాడుతున్న ఎల్ఐసి ఎవోఐ

*మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

రాష్ట్రంలో 12లక్షల ఏజెంట్‌ల పరిరక్షణకొరకు పోరాడుతున్న ఏకైక ట్రేడ్ యూనియన్ ఎల్ఐసి ఏవోఐ అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వి‌ఎన్ రెడ్డి, జోనల్ ప్రధాన కార్యదర్శిలు అన్నారు. ఆదివారం స్థానిక సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఏజెంట్‌లకు ప్రొఫెషనల్ ట్యాక్సీ రద్దుచేయాలని అన్నారు. ఏజెంట్‌ల క్లబ్‌రోస్టర్ 15శాతం లాప్‌సెషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాలసీదారులకు బోనస్ పెంచాలని అన్నారు. ఏజెంట్‌ల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంది కేవలం ఎవోఐ మాత్రమే అని స్పష్టం చేశారు. ఏజెంట్‌లకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చేనెల 23,24వ తేదీలలో విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 6వ జాతీయ మహసభలు జరుగుతాయని వీటికి ఏజెంట్‌లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎల్ఐసి ఎవోఐకి సిఐటియు పూర్తి మద్దతు ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు తెలిపారు. ఎవోఐ ప్రతి పోరాటంలో సిఐటియు మద్దతు ఉంటుందని అన్నారు. అనంతరం ఎల్ఐసి ఎవోఐ




లోగోను ఎస్‌వి‌ఎన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్, కోశాధికారి రామనర్సయ్య, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు తాల్లూరి శ్రీనివాస్, కార్యదర్శి కమటం స్వామి, వెంకన్న, రాబోజీ, కోశాధికారి చెన్నూరి నర్సింహారావు, నాగరత్నం, అరుణ, వివిధ బ్రాంచ్‌ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*మరిపెడ, ఏప్రిల్23, ప్రభాతవార్త*

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని తగిన నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అనేపురం గ్రామంలోని అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, డోర్నకల్ నియోజ కవర్గ ఇంచార్జ్ జాటోతు రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. అకాలంగా గాలివాన రావడంతో మామిడి, మొక్కజోన్న, వరి పంటలు పూర్తిగా నెలమట్టం అయ్యాయన్నారు. పంటలు సరిగా పండక రైతులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రకృతి వైపరిత్యాల మూలంగా రైతుల పంటలు దెబ్బతినడం బాధాకరం అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని లేని పక్షంలో



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పైండ్ల రఘువీరారెడ్డి, నాయకులు తోట వెంకన్న, బోట్టు రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవినాయక్, అనిల్, సంతోష్, సంపత్, మహేష్, రామకృష్ణ, రాజేష్, నరేష్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ముల్లంగి గుడ్‌బై

*మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త*



బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి ఆదివారం పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామ చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బిజెపి పార్టీలో కొంతమంది ఒంటెద్దుపోకడ వలన మనస్థాపంతో బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రశ్నిద్దామంటే ప్రొటోకాల్ నిబంధన అడ్డొస్తుందని, భావ స్వేచ్చ హక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎనలేని కృషిచేసిన తగిన గుర్తింపు రాలేదని, పార్టీలో నేను ఎంతో క్రమశిక్షణతో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుంటే తనకు కొంతమంది నాయకులు అడ్డువస్తున్నారని దాంతో చేసేదేమి లేక పార్టీ నుండి వైదొలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన రాజవర్ధన్‌రెడ్డికి కుడిభూజంగా ఉన్న ముల్లంగి ప్రతాప్‌రెడ్డి రాజీనామతో పట్టణంలో కొంతవరకు పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. నన్ను నమ్మి నాతో ఉన్న కార్యకర్తలతో చర్చించి రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

## 25న బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరి సమావేశం

*మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

ఈ నెల 25న మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి గార్డెన్‌లో నియోజక వర్గస్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్లీనరి సమావేశం నిర్వహించనున్నట్లు



ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో, పట్టణ మున్సిపల్ వార్డుల్లో పార్టీ గద్దెలకు రంగులద్ది పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అత్యంత నిరాడంబరంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబరాలను నిర్వహించాలన్నారు. ఆరోజు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం ఉండేలా గులాబిమాయం చేయ్యాని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలకు రంగులద్ది జెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యేవారందరు గులాబి చొక్కాలు, మహిళలు గులాబిరంగు చీరెలను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వివోఏల సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించాలి



*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

ఐకెపి వివోఏలు గత ఏడు రోజులుగా చేస్తున్న నిరవదిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సమ్మె శిభిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ.. వివోఏల సమస్యల పట్ల రాష్ట్రప్రభుత్వం చలనం లేకుండా ఉండడం సరైంది కాదని విమర్శించారు. సమ్మె మరింత ఉదృతం కాకముందే ప్రభుత్వం డిమాండ్‌లను పరిష్కరించాలని లేని యెడల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, వేముల రుజన్య, యాకమ్మ, రాధిక, కృష్ణవేణి, పవన్, శోభ, అనిత, మంజుల, సుధాకర్, అక్బర్ పాల్గొన్నారు.

## అనాధశ్రమంలో వార్తపత్రిక ఈడి జన్మదిన వేడుకలు



*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్23, ప్రభాతవార్త*

వార్త దినపత్రిక ఈడి గౌరవ్ గిరీష్ సంఘీ జన్మదినం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆశా అనాధాశ్రమంలో వార్త రిజనల్ మేనేజర్ జె.వి. రత్నం ఆదేశాల మేరకు జిల్లా బ్యూరో మద్దినేని గుట్టయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ జెర్రిపోతుల వెంకన్నగౌడ్‌తో కలసి కేక్ కట్‌చేశారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తన కలం ద్వారా వెలికితీసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత సంఘీకే దక్కుతుందని అన్నారు. వారు ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, నిండునూరేండ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ఆశీసులు ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచర్జ్ ఆకుల రమేష్, రిపోర్టర్లు సుదీర్, శ్రీనివాస్, అనాద ఆశ్రమ యజమాని, అనాద పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం దీక్షా సభను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్, ఏప్రిల్23, ప్రభాతవార్త*



నేడు ఖమ్మం జిల్లాలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన దీక్షను విజయవంతం చేయాలని టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, పట్టణ ఒబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంలు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. మచ్చలేని నాయకుడు రేవంత్‌రెడ్డిపై మునుగోడు ఎన్నికల్లో రూ.25కోట్లు బీఆర్ఎస్ దగ్గర తీసుకున్నాడని బిజెపి ఆరోపించడం సిగ్గుచేటన్నారు. ఆ ఎన్నికకు ముందే ముగ్గురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం బిజెపి పార్టీ చేసిందని ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. నేటి సభకు భారీఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

## గాడిపల్లి కుటుంబానికి పరామర్శ

*చిన్నగూడూరు, ఏప్రిల్23, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని విలేఖరి శ్రీనివాస్ మత్యమూర్తి గాడపెల్లి భద్రమ్మ(92) గత కొన్నిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆమెకు నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాంసింగ్, అయూబ్‌పాషా, మురళీధర్‌రెడ్డి, మంగపతి రావు, చెన్నారెడ్డి, చెన్నయ్య బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం, నెల్లికుదురు, శ్రీరామగిరిలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీఠ వస్తుందన్నారు. మహానీయుడు కేసిఆర్ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రైతు బంధు, ఇన్సు రెన్సు, రుణమాఫీ, పంటలకు పంటపెట్టుబడి యాడాదికి ఎకరాకి రూ.10వేలు, కాళేశ్వరం నీటితో కాలువల ద్వార ఎండాకాలం చెరువులను నింపి అన్నధాతకు అండగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల ద్వార వరిధాన్యంతోపాటు, మొక్కజొన్నలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి రైతులు అండగా నిలిచి రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి నడుం బిగించాలన్నారు. అదే విదంగా అయా గ్రామాల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడానికి ఖాళీ స్థలాలు లేవని, ప్రభుత్వం రైతులకోసం 4 ఎకరాల స్థలాన్ని కొనుగోలు కేంద్రాలకోసం కేటాయించాలని సభావేధికలో ఎమ్మెల్యేను కోరగా తొర్రూరు అర్‌డిఓతో మునిగలవీడు వేధికలో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వ భూమిని గుర్తించాలని సిఫారస్ చేశారు. అయా కార్యక్రమాల్లో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, నెల్లికుదురు, ఎర్రబెల్లిగూడెం, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, పొనుగోటి దేవేందర్‌రావు, రైతు బంధు జిల్లా, మండల కోఆర్డీనేటర్లు భూక్య బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, గుండా వెంకన్న, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, అయా గ్రామాల సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, నల్లాని నవీన్‌రావు, నెల్లికుదురు ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్, సర్పంచ్ బిక్కు నాయక్, పులి వెన్నం సుధాకర్‌తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవలు మరువలేనివి

నెల్లికుదురు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త




మండల కేంద్రానికి చెందిన కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ తరుపున గ్రామప్రజలకు స్వచ్చంధంగా చేస్తున్న సేవలు మరువలేనివి స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌లు కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాకతీయ ఫ్రెండ్సు అసోసియేషన్ ప్రతినిధులు గ్రామప్రజల సమక్షంలో గ్రామానికి చెందిన ఎవ్వరైన మృతిచెందితే తరలించే 'స్వర్గ రథం'ను గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్, ఎంపిటీసిల సమక్షంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మద్ది లింగమూర్తి, వి ఉపేందర్, వెల్కూచి చంద్రప్రకాష్‌తోపాటు పలువురు అసోసియేషన్ సభ్యులు, ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, గడ్డం యాలాద్రీ, యాకుబ్‌రెడ్డి, వెన్నం సుధాకర్, వెంకటేశ్వర శర్మ, వెన్నాకుల ఉపేందర్, బచ్చు నాగన్న, వెల్కూచి రమేష్, రవిలతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## చట్ట సభల్లో పద్మశాలిలకు ప్రాధాన్యత ఇవ్వాలి

దంతాలపల్లి, ఏప్రిల్23, ప్రభాతవార్త




అన్ని రాజకీయపార్టీలు పద్మశాలీలను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని ప్రతి పార్టీ చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బాలాజిగార్డెన్‌లో నిర్వహించిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాదించుకున్న స్వరాష్టంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అవకాశాలు కల్పించలేదని పెర్కొన్నారు. ఈ ప్రాంతంలో పద్మశాలీలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం బాధాకరం అని ప్రభుత్వాలు అనేక హామిలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పెన్షన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, రవీందర్, వెంకన్న, నాగార్జున, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్ తండ్రి చీకటి జనార్ధర్ ఇటీవల చనిపోవడంతో ఆదివారం దశధిన ఖర్మకు హాజరై చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అదే గ్రామానికి చెందిన మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కదిరే రవీందర్ కోడలు, చిన్ననాగారం గ్రామ మాజీ సర్పంచ్ బైరు బాలయ్య చిన్నకూమార్తె కదిరే సృజన ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండ వెంకన్న, ఎంపిటీసి కదిరే జగన్, గ్రామపార్టీ అధ్యక్షులు మహేష్, చందు, ఉప్పలయ్య, బిక్షపతి, యుగేందర్, రాము, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సతీష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పత్తిని సాగుచేస్తె తీర పత్తిని విక్రయించడానికి వెళ్ళగా, సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో అప్పులపాలైవుతున్నామని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన రైతులు భూక్య శ్రీను, జాఠోతు కిషన్, బైరు యాదగిరి, భూక్య రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...పత్తికి ధర రూ.10వేల వరకు ఉంటుందని మండలంలోని పలుగ్రామాల రైతుల సాగుచేశారని, తీర ప్రస్తుతం పత్తికి ధర మార్కెట్‌లో కేవలం రూ.6వేలు మాత్రమే ఉందన్నారు. దీనితో రైతులుగా మేము పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలయ్యే ప్రమాధం ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రూ.10వేలు పత్తికి కింటాకు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.

కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, డైరెక్టర్ పెండ్లి నారాయణలను కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి దంపతులు ఆదివారం శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, తాటికొండ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, రైతు బంధు సమితి గుండారం కన్వీనర్ బొల్లపల్లి శంకర్ గౌడ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులున్నారు.

# తొర్రూరు వార్త

## బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా జెల్లక వీరయ్య

నెల్లికుదురు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని పార్వతమ్మగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా జెల్లక వీరయ్యను స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....గత అనేక సంవత్స రాలుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ, నిత్యం ప్రజల్లో ఉంటున్న వీరన్న సేవలను గుర్తించి, రానున్నవి ఎలక్షన్ సమయం ఐనందున పార్టీ సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి గ్రామపార్టీ అధ్యక్షుని బాద్యతలు కట్టబెల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరుపాటి రుక్మిణిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు మట్ట సురేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ నిదానంపెల్లి ప్రవీణ్, నాయకులు నాగయ్య, సాదు శ్రీనివాస్, ఆకుల కొంరయ్య, మట్ట చంద్రారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నెల్లికుదురు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నేతలు బైస ఎల్లయ్య, ఉప్పలయ్యల తండ్రైన ఐలయ్య ఇటీవల మృతిచెందగా, ఎమ్మెల్సీ రవీందర్‌రావు మృతుని ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు, ఎడ్ల వేణు, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ జేరిపోతుల వెంకన్న, మంగళంపెల్లి కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, ఏప్రిల్23, ప్రభాతవార్త

తొర్రూరు నుండి అన్నారం వైపు నడిచే భద్రకాళి ఆటోయూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అద్యక్షునిగా కోటగిరి సంతోష్‌గౌడ్, ఉపాద్యక్షునిగా రావుల రాజు, కార్యదర్శిగా ముత్యం ఉపేందర్‌గౌడ్, కోశాధికారిగా బచ్చలి రమేష్, గౌరవ అధ్యక్షులుగా సిరికొండ విక్రమ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై దిగజారుడు ఆరోపణలు తగదు

కేసముద్రం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజావ్యతిరేకపాలనను కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తుంటే ఆయన ఇమేజ్‌ను, కాంగ్రెస్‌పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేనితనంతో ఆయనపై దిగజారుడు ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్‌లు అన్నారు. కేసముద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పట్ల బిజెపి నాయకుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అర్థం లేని ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి రూ.25 కోట్లు చేతులు మారాయని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడడం సరైంది కాదన్నారు. నిజంగా బిజెపి ఇక్కడి బిఆర్ఎస్ మీద పోరాటంచేసి ఉంటే ఢిల్లీలో జరిగిన మద్యం ముడుపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమె ల్సీ కల్వకుంట్ల కవితను ఎందుకు అరెస్టు చేయలేదో ముందు సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు కలిసి కుట్రపూరితమైన ప్రచారం చేసి కాంగ్రెస్‌పార్టీని, రేవంత్‌రెడ్డిని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనే రాజేందర్ ఈ మాటలు మాట్లాడినట్లు భావిస్తున్నామన్నారు. మరోమారు ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోబోర న్నారు. ఈటెల రాజేందర్ ఇప్పటికైనా తాను రేవంత్‌రెడ్డిపై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నెల్లికుదురు మండల అధ్యక్షుడు భైరు అశోక్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, చిరగాని సారయ్య, గుజ్జునూరి బాబురావు, కూరెల్లి సతీష్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, మలిశెట్టి శ్యామ్, సర్పంచ్ బాలునాయక్, ఉపసర్పంచ్ చిన్నవెంకన్న, రమావత్ స్వామి, రావుల మల్లేష్, బీమానాయక్ పాల్గొన్నారు.



## రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి



కేసముద్రం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

చాలీ చాలని కమీషన్లతో ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలని కేసముద్రం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గొర్రె వెంకన్న కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పెడచెవిన పెడుతున్నారని, సిఎం తమకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. సమస్యల పరిష్కారం దిశంగా ప్రభుత్వంపై పోరాడేందుకు డీలర్ల సంఘం రాష్ట్ర నాయకత్వం జెఏసిగా ఏర్పడి జూన్ 5లోగా తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు వెళతామని నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఈనెల 25న రాష్ట్ర జెఎసి నిర్వహించనున్న సమావేశానికి డీలర్లు అందరు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జంపాల రమేష్, సట్ల రజితశ్రీనివాస్, ఎండి అలీ, ఎం.రజిత, వెంకట్రావు, సర్వర్, రాజు, వీరస్వామి, రాజయ్య, రాంబాబు, భారతి, రవీందర్, హేమా, రవి పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా చిప్ప అశోక్

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:



పద్మశాలి భవన్ నారాయణగూడ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్‌రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ఎల్.రమణ ఎమ్మెల్సీ, గుండు సుధారాణి వరంగల్ మేయర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ములుగు జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిని చిప్ప అశోక్‌ను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామార్తపు మురళి చేతుల మీదిగా చిప్ప అశోక్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతా ఉపాధ్యక్షుడిగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిప్ప అశోక్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, పద్మశాలి కుల బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలీల ఐక్యతకు మరింత బలాన్ని ఇచ్చే విధంగా అన్ని విధాలుగా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి, కందగట్ల శ్రీనివాస్, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, ములుగు జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి మంచు రమేష్, తెలంగాణ ప్రాంత రాష్ట్ర విభాగం కమిటీ మెంబర్ కందగట్ల శ్రీనివాస్, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పసరాలో అకాలవర్షం బీభత్సం

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండలంలోని పసర గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో అకాల వర్ష బీభత్సం సృష్టించింది. పంట పొలాలు చేతికొచ్చే సమయంలో ఈదురు గాలులతో వర్షాలు పడడంతో చేతికి వచ్చిన పంట పొలాలు నేలకు వరగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. భారీ వర్షంతో పసర గ్రామం నుండి మేడారం వెళ్లే రహదారిలో ఆర్బి దగ్గర ఆర్ అండ్ బి అధికారులు పాత రోడ్డును మొత్తం తవ్వి కంకర పోసి వదిలేశారు. రోడ్డు వెంట డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్డుపై వర్షపు నీరు మోకాల్లోతులో నీరు చేరి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎండాకాలంలో పరిస్థితి ఇలా ఉంటే వర్షాకాలంలో పడవలు వేసుకుని తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ నిర్మాణాలకు సహకరించాలని, అలాగే ఆర్ అండ్ బి అధికారులు కంకర పోసిన రహదారిని వెంటనే డాంబర్ పోసి పూర్తి చేయాలని, వర్షపు నీరు ఆగకుండా సైడ్ డ్రైనేజీల నిర్మించాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం



నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మాజీ మంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేదర్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుద్రగూడెం జాతీయ రదారిపై ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు 25 కోట్లు తీసుకున్నారని నిరాధార వాఖ్యలు చేసిన ఈటెల రాజేందర్ పద్ధతి సరైంది కాదని ఆయన దుయ్యబట్టారు. పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విసిరిన ఛాలెంజ్‌కు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సరైన సమాధానం చెప్పడంతో పాటు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణానికి సిద్ధం కావాలని డిమాండ్ చేయడంతో వెనుకడుగు వేసిన ఈటెల రాజేందర్‌ను ఇలాంటి అసత్యపు ప్రచారాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా ఆధారాలు లేని మాటలు మాట్లాడకుండా పిచ్చి కూతలు కూయకుండా మాజీ మంత్రి ఈటెల రాజేందర్, మానుకోవాలని లేని పక్షంలో రాభోయే రోజుల్లో ప్రజలే బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భైరాని కోటి, గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు మామిండ్ల రాజిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు, భరత్, మహేందర్, సురేష్, మహేష్, నరేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు 50వేలు నష్టపరిహారం అందించాలి

– మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

అకాల వర్షానికి పంట నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బసిరెడ్డిపల్లి, బచ్చన్నపేట, తమ్మడపల్లి గ్రామాల్లో పర్యటించారు. అకాల వర్షాల వల్ల జనగామనియోజకవర్గంలోని గ్రామాల్లో చేతికి వచ్చిన పంటలు నష్టపోవాల్సి వచ్చిందని, తక్షణమే రాష్ట్రప్రభుత్వం కేంద్ర బృందాలను పిలిపించి ఎన్యుమరేషన్ చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేలు ఆర్థికసాయం అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్, దిడిగే రమేష్, మోహన్‌రెడినడ, తాడూరి సిద్ధారెడ్డి, యండి.గౌస్, కుమ్మరివద్దు, రామ్మోహన్‌రెడ్డి, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, పెద్దటి శ్రీను, పెద్దటి యాదగిరి, ఏనుగు కనకయ్య, బండారు అంజయ్య, బొమ్మెన అంజయ్య, రాజయ్య, అట్ల నర్సిరెడ్డి, గంధమల్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లీనరి సమావేశాన్ని పండుగలా జరుపుకుందాం

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 25న నిర్వహించతలపెట్టిన ప్లీనరిని పండుగలా జరుపుకునేందుకు అందరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, జిల్లా నాయకురాలు దార్ల రమాదేవిలు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాటాలు నిర్వహించి రాష్ట్రాన్ని సాధించుకొని అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. రాభోయే రోజుల్లో పార్టీని పటిష్ట పరిచి మూడో సారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. 25న జరుపనున్న ప్లీనరికి ప్రతి మండలం గ్రామానికి చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని సుమారు 8వేల మందితో ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పట్టణాల్లో ఉదయం జెండావిష్కరణలు చేసి 10గంటల వరకు నర్సంపేట మార్కెట్ యార్డుకు రావాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, బానాల ఇందిరా, గోనె యువరాజు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొడారి రవి, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకుల విజేందర్, గట్ల సుదర్శన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు అండగా ప్రభుత్వం..

## రైతులు ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా
## పెద్దపహాడ్‌లో పంటనష్టాన్ని పరిశీలించిన మంత్రి
## వడగండ్ల వానపై మంత్రి సమీక్ష
## పంటనష్టాలను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఉరుములు, మెరుపులు, వడగండ్లు, గాలివానతో రైతాంగాన్ని అతలాకుతలం చేసిన అకాలవర్షాలపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంటనే స్పందించారు. శనివారం సాయంత్రమే సంబంధిత జిల్లాల కలెక్టర్లను, అధికారులకు ఫోన్‌లో మాట్లాడి అప్రమత్తం చేసిన మంత్రి ఆదివారం మరోసారి కురిసిన వానలకు నష్టపోయిన పంటలను స్వయంగా పరిశీలించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశారు. జరిగిన పంటనష్టాల అంచనాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి జనగామకు సమీపంలో ఉన్న పెద్దపహాడ్ గ్రామంలో పంటనష్టాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితమే ప్రకృతి భీభత్సానికి రైతాంగం బలైంది. స్వయంగా సీఎం కేసీఆర్ ఆయా చోట్ల పర్యటించి రైతుల పంటనష్టాలను పరిశీలించారు. రైతులకు భరసా కల్పించారు. పరిహారం గతంలో ఎక్కడా ఎన్నడూ ఇవ్వనంతగా ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ప్రకటించారు. ఈనష్టాలు రైతులు మరిచిపోకముందే మరోసారి వడగండ్లు అకాల వర్షాలు కురవడం దురదృష్టం అని, ప్రకృతి ప్రకోపిస్తే తట్టుకోవడం తప్ప చేసేదేమి లేదని, ఇప్పటికే రాష్ట్రంలోనే అందరికంటే ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మన జనగామ జిల్లాలోనే ప్రారంభించుకున్నాం అన్నారు. దీంతో కొంతనష్టాలు తగ్గాయి. ఇంకా పంట చేతికి వచ్చే ముందే కురిసిన వర్షాలకు రైతుల విలవిలలాడుతున్నారు. వారిని పూర్తిగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని, సీఎం కేసీఆర్ మనసున్న మహరాజు స్వయంగా రైతు, రైతుకష్టాలు తెలిసినవాడు, రైతుపక్షపతి తప్పకుండా ఆదుకుంటారన్నారు. ఈ విషయాన్ని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన పరిహారం అందేలా చూస్తామని వివరించారు. అలాగే అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని, స్వయంగా క్షేత్రాలకు వెళ్లిరైతులతో మాట్లాడి పంటనష్టాలను అంచనా వేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో పంటనష్టాల పరిశీలన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, వ్యవసాయశాఖ అధికారులు, ఇతరప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్యపడొద్దు

## ప్రభుత్వం ఆదుకుంటుంది – జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త** అకస్మాత్తుగా వచ్చిన ఈదురుగాలులు, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, రైతన్నలు ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షపు నీటికి కొట్టుకపోవడం, కోతకొచ్చిన మామిడి పంట నెలరాలిపోవడంతో రైతులకు అధికారులు అండగా ఉంటూ నివేదికలు త్వరితగతిన రూపొందించి ఇవ్వాలన్నారు. వ్యవసాయ సంబంధిత అధికారులందరు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను సందర్శించి వాస్తవ నివేదికలను సమర్పించాలన్నారు. పంటను కోల్పోయిన రైతులకు ధైర్యాన్ని చెప్పాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, జిల్లా అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, నాలుగు మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ సీఈఐఆర్ ద్వారా గుర్తించ వచ్చు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎప్రిల్ 23:** మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి సంబందించిన వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. మొబైల్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్ల పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీపీ ప్రజలకు సూచించారు.

# కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌తో గర్భిణులకు ఆరోగ్యం

## డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య



**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌తో గర్భిణీ స్త్రీలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ప్రధాన వైద్యులు డాక్టర్ సుకుమార్, డాక్టరన చంద్రకాంత్‌తోపాటు వైద్య సిబ్బంది అందు బాటులో ఉండడంతో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం దవాఖానకు వచ్చిన ఒక గర్భిణీ స్త్రీకి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను అందించి ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఎంతో వ్యయం చేసి ఇచ్చిన ఈ కిట్ సద్వినియోగం చేసుకోవాలని, కిట్టువల్ల కలిగేఉపయోగాలను వివరించారు.

# ములుగులో ఎమ్మెల్యే టికెట్‌కై బిజెపిలో ఆశావహులు

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన వీరంతా గత మూడేళ్లుగా బిజెపి కార్యక్రమాలకు హాజరవుతు పార్టీని బలోపేతం చేసే దిశలో కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రధాన పోటీనిచ్చే బిజెపి ములుగు జిల్లాలో కూడా బలోపేతం చేసే దిశలో కృషి చేస్తున్నామని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను చేపడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నారు. ఒకప్పుడు బిజెపి అంటే తెలియని ప్రజలకు ప్రస్తుతం బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని ప్రజల్లోకి తీసుకుపోతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలకు పోటీగా బిజెపి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లోకి బిజేపి సంక్షేమ పథకాలను తీసుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎంతో బలమైన రాజకీయ శక్తిగా ఉన్న క్రమంలో ఆ పార్టీని ఎదుర్కొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలనుకుంటుంది. అయితే ములుగు జిల్లాలో మాత్ర ం ప్రస్తుతం ఇప్పటి వరకు బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీల తరువాతనే బిజెపి ఉంటుందనేది నిర్వివాదాంశం. అయితే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీలను వెనక్కి నెట్టి బిజెపి అభ్యర్థిని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోవాలే లక్ష్యంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావుతో పాటు జిల్లా నాయకత్వం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఎదుగుతుండడం, రానున్న రోజుల్లో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం పావులు కదుపుతుండటంతో బిజెపి ములుగు నియోజకవర్గంలో నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. ములుగు నియోజకవర్గంలో కాంగ్రేస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను అధిగమించి గెలువాలనే సంకల్పాన్ని బిజెపి పార్టీ జిల్లా నాయకత్వం ఉన్నట్లుగా ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### బిజెపి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నది వీరే...

ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ కోసం ఇప్పటి నుండే బిజెపి నాయకులు తమ పార్టీ అధినాయకులతో చర్చలు జరుపుతున్నారు. ములుగు ఎస్టీ నియోజకవర్గం అయినందున అటు లంబాడీలు, ఇటు ఆదివాసీ తెగకు చెందిన నాయకులు పోటీ పడుతున్నారు. బిజెపి నుండి తమకు టికెట్ ఇవ్వాలని వారు పార్టీ అధిష్టానంలో ఉన్న తమ గాడ్ ఫాదర్‌లను కోరుతున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్య పల్లె గ్రామానికి చెందిన అజ్మీర క్రిష్ణవేణి నాయక్ గతంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె ములుగు జిల్లా నుండి బిజెపిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హోదాలో సేవలందిస్తూ ములుగు ప్రాంతంలో బిజెపి జిల్లా కమిటీలు, అనుబంధ కమిటీలతో సమన్వయంతో ముందుకు పోతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తుంది. ఈమె గతంలో 2009 లో జరిగిన ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుండి పోటీచేసి ఓటమిపాలైంది. అప్పట్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అధిక మొత్తంలో క్రిష్ణవేణి నాయక్ ఓట్లు సాధించింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుండి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తుంది. ఇదే మండలానికి చెందిన మరో నాయకుడు భూక్య జవహర్ లాల్ వెంకటాపూర్ మండల బిజెపి అధ్యక్షుని హోదాలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను మండలంలో చేపడుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇతడు గతంలో వెంకటాపూర్ మండలంలో జడ్పీటీసీకి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలానికి చెందిన బిజెపి నాయకులు తాటి క్రిష్ణ బిజెపిలో గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గా పనిచేస్తూ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. ఆదివాసీ గిరిజన తెగకు చెందిన తాటి క్రిష్ణ ఏజెన్సీ ఏరియాలో బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నాడు. ఉన్నత విద్యావంతుడైన భూక్య రాజు నాయక్ బిజెపి పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇంచార్జ్ గా పనిచేస్తూ ములుగు జిల్లాలో బిజెపి పటిష్టతకు పనిచేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి బిజెపి టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. అలాగే ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కుమారుడు పోరిక ఉత్తం కుమార్ బిజెపి పార్టీలో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బిజెపి నుండి ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారిలో ఉత్తం కుమార్ ఉన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ములుగు నియోజకవర్గంలో ఎలాగైన తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలనే యోచనలో ఆ పార్టీ వర్గాలు ఉన్నాయి.







# ఉత్తర యుద్ధం అద్భుతమైన కార్యక్రమం

## టెలి కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పెద్దికి మంత్రి కేటీఆర్ అభినందన



**నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** ఈ నెల 25న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో జరిగే ప్లీనరి సమావేశాల్లో ఉత్తరయుద్ధం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఆమోదించాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట నియోజకవర్గంలో శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటీవల ప్రారంభించిన ఉత్తర యుద్ధం కార్యక్రమం రోజు రోజుకు ప్రశంసలందుకుంటుందన్నారు ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిదులు పార్టీ నాయకులు, రైతులు, తమ మద్దతును తెలుపుతూ కేంద్రానికి లేఖలు రాయడం జరిగింది. తాజాగా ఈ కార్యక్రమం పట్ల నేడు నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఐటి పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు అభినందించారు. చాలా మంచి కార్యక్రమం తీసుకున్నారని కితాబిచ్చారు. ఈ ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 119 నియోజకవర్గ స్థాయి ప్లీనరి సమావేశాలలో తీర్మాణాలు ప్రవేశపెట్టి ఆమోదించాలని కేటిఆర్ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. ఈ ఉత్తర ఉద్యమం కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించాలని కేటిఆర్ కోరారు.